



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 164 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 23 ఫిబ్రవరి 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## చైనాలో మరో కొత్త వైరస్



గత ఐదేళ్ల క్రితం చైనాలో ఉద్భవించిన కొవిడ్-19 ప్రపంచదేశాల్ని అల్లకల్లోలం చేసింది. కరోనా బారిన పడి లక్షల మంది మృతి చెందారు. ఆర్థిక వ్యవస్థలు అస్తవ్యస్తం అయ్యాయి. కొవిడ్ వైరస్ అంటేనే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అయితే తాజాగా చైనాలో మరో కొత్త వైరస్ ను కనుగొన్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. కొవిడ్-19 వైరస్ ను పోలినట్లు ఈ వైరస్ ఉన్నట్లు కనుగొన్నారు. చైనాలోని పరిశోధకుల బృందం గబ్బిలాల్లో ఈ వైరస్ గుర్తించారు. ఈ వైరస్‌కు

మిగతా 2

## ట్రూడో చేతిలో భంగపడ్డ ట్రంప్



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి పొరుగుదేశం కెనడాతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ట్రంప్ పాలన ప్రారంభమైనప్పటి నుండి కెనడాపై విధించిన సుంకాలు, వ్యాపార పరమైన ఒత్తిళ్లు ఆ దేశంతో సంబంధాలను మరింత కఠినతరం చేశాయి. అంతేకాదు కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా అభివర్ణించడం వివాదాస్పదమైంది. ఇలాంటి రాజకీయ ఉద్రిక్తతల నడుమ అమెరికా-కెనడా ఐస్ హాకీ మ్యాచ్ మరింత

మిగతా 2

## సత్తా చాటిన అదాని



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశీయ పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానికి చెందిన అదానీ గ్రూప్.. మరోసారి సత్తా చాటింది. ఆర్థిక బలాన్ని నిరూపించుకుంది. సంస్థల పురోగతిలో స్థిరత్వాన్ని ప్రదర్శించింది. రికార్డు స్థాయిలో ఆదాయాన్ని పెంచుకోగలిగింది. దేశ మౌలిక సదుపాయాల రంగంలో అగ్రగామిగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. డిసెంబర్ 2024తో ముగిసిన 12 నెలల్లో- అదానీ గ్రూప్ రూ. 86,789 కోట్ల రూపాయల ఈబీఐటీడీఏ వెనుకబడి ఉన్నప్పటికీ.. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఏకంగా 10.1 శాతం పెరుగుదలను నమోదు చేసుకుంది. డిసెంబర్‌లో

మిగతా 2

# నన్ను తేలిగ్గా తీసోకవద్దు

## ఫడణవీస్ గడ్డపై తొడగొట్టిన శిందే!



**ముంబై :** ఎంతో క్లిష్ట పరిస్థితుల మధ్య కొలువుదీరిన మహారాష్ట్ర ప్రభుత్వంలో అంతా సవ్యంగా ఏమీ లేదా..? సీఎం పదవి దక్కనందుకు ఏక్ నాథ్ శిందే చిందులు తొక్కుతున్నారా..? శివసేనను చీల్చి తానేం చేశానో చెబుతూ హెచ్చరికలు పంపుతున్నారా? వీటన్నిటికీ ఔననే సమాధానమే వస్తోంది. మహారాష్ట్ర స్థానిక ఎన్నికల ముంగిట మహాయుతి కూటమిలో విభేదాలు ఉన్నట్లుగా జరుగుతున్న సమయంలో శివసేన అధ్యక్షుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిందే 'నన్ను తేలికగా తీసుకోకండి' అంటూ హెచ్చరికలతో కూడిన సూచనలు చేయడం కలకలం రేపుతోంది. శుక్రవారం నాగపూర్ లో శిందే విలేకరులతో మాట్లాడారు. 'నేను ఓ సాధారణ కార్యకర్తను. బాబాసాహెబ్ (బాల్ థాక్రే) అడుగుజాడల్లో నడిచిన వ్యక్తిని. అందరూ దీన్ని అర్థం చేసుకోవాలి. 2022లో

మిగతా 2

# ప్రాణాలిచ్చిన చరిత్ర తమిళులది

## కేంద్రాన్ని హెచ్చరించిన కమల్ హాసన్



**చెన్నై :** ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎమ్ఎన్ఎమ్) అధినేత కమల్‌హాసన్ తాజాగా భాషా సమస్యపై కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఎమ్ఎన్ఎమ్ పార్టీ 8వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కమల్‌హాసన్ మాట్లాడుతూ, తమిళులకు భాష అత్యంత ముఖ్యమైనదని, ఈ విషయంలో తమతో ఆటలాడరాదని స్పష్టం చేశారు. కమల్‌హాసన్ తన ప్రసంగంలో తమిళుల భాషాపై ప్రేమను వివరించారు. "తమిళులకు భాష ఎంతో విలువైనది. భాష కోసం ప్రాణాలు వదిలిన ఘనత మాకే ఉంది. మేము మా పిల్లలకు ఏ భాష కావాలో తాము ఎంచుకునే స్వేచ్ఛ కల్పిస్తాం. కేంద్రం తీసుకువచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ)పై మాకు తీవ్ర అభ్యంతరం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో ప్రస్తుతం రెండు భాషల విధానం అమలులో ఉంది. అయితే, కేంద్ర ప్రభుత్వం ఎన్ఈపీ కింద హిందీతో కలిపి మూడు భాషల విధానాన్ని అమలు చేయాలని ప్రోత్సహిస్తోంది. దీనిని అధికార డీఎంకే సహా తమిళనాడు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఇప్పటికే ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తాజాగా తమిళనాడు

మిగతా 2

# విరిగిన సీట్లో కూర్చోబెడుతారా?

## ఎయిర్ ఇండియాపై కేంద్రమంత్రి ఆగ్రహం




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తాజాగా తనకు కలిగిన అసౌకర్యంపై నిలదీశారు. ఎయిర్ ఇండియా సేవలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భోపాల్ నుంచి ఢిల్లీకి విమానంలో ప్రయాణించే సమయంలో తనకు విరిగిపోయిన సీటును కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించకుండా, విరిగిన సీట్లు కేటాయించడం మోసమేనని విమర్శించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఎయిర్ ఇండియా విమానంలో ఎక్కిన వెంటనే తాను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉందని గుర్తించారు. సిబ్బందిని ప్రశ్నించగా, యాజమాన్యం ఈ సీటును విక్రయించకూడదని ఆలస్యంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేకాకుండా విమానంలో మరికొన్ని సీట్ల పరిస్థితి కూడా ఇలాగే ఉందని సిబ్బంది వెల్లడించారు. అయితే, తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోవాలని ఆఫర్ చేసినా

మిగతా 2

# అధిష్టానం ఎవరి పక్షం ..!

## ఏవీ వర్సెస్ అఖిల ప్రియ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నారు. ఒకే పార్టీలో నాయకులు కూడా! పైగా నిరంతరం మీడియాలో కనిపిస్తుంటా రు. ఏదో ఒక వివాదంతో ఎప్పుడూ కీచులాడుకుంటూనే ఉంటారు. పైగా ఇద్దరిపైనా కేసులు కూడా ఉన్నా యి. వారే.. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ఏవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ. వీరి మధ్య మొదట్లో బాగానే ఉన్నప్పటికీ.. తర్వాత తర్వాత రాజకీయంగా విభేదాలు మొదలయ్యాయి. ఎవరికి వారు తమదే పైచేయి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఏవీ సుబ్బారెడ్డిపై అఖిల ప్రియ తరచుగా విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో ఆయనపై జరిగిన హత్యా యత్నం కేసులోనూ ప్రియ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే.. తాజాగా ఏవీ సు బ్బారెడ్డికి ఉన్న సొంత ఇల్లుపై ప్రియ కన్నేశారు. తన నియోజకవర్గం ఆళ్లగడ్డలో ఏవీకి సొంతగా ఇల్లుంది. అయితే.. దీనిని ఏదో

మిగతా 2



# టెన్షన్‌లో కూటమి

## మారుతున్న లెక్కలు, చంద్రబాబు అలర్ట్..!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో రాజకీయ లెక్కలు మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలలు పూర్తయింది. ఈ సమయంలో ప్రభుత్వ పాలన పైన ప్రజల మూడ్ ఏంటనేది కీలకంగా మారుతోంది. గ్రాడ్యుయేట్ల నాడి కూటమి పైన ఎలా ఉందో తెలిసిపోనుంది. ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కూటమి సిద్దమైంది. అయితే, క్షేత్ర స్థాయిలో మారుతున్న లెక్కలు కూటమి నేతల్లో టెన్షన్ పెంచుతున్నాయి. దీంతో.. సీఎం చంద్రబాబు అలర్ట్ అయ్యారు. మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ ఎన్నికల్లో రాజకీయంగా ఉత్కంఠ పెంచుతున్నాయి.

**కూటమికి ప్రతిష్ఠాత్మకం :** రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్లు, ఒక ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో రెండు గ్రాడ్యుయేట్ల సీట్ల గెలుపు కూటమికి ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ఈ ఎన్నికల్లో హోరాహోరీ పోరు ఖాయంగా కనిపిస్తోంది. ఉభయగోదావరి, కృష్ణా - గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థులకు పీడీఎఫ్ గట్టి ఫైట్ ఇస్తోంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ స్థానం లో మాత్రం యూనియన్స్ మధ్య పోటీ నెలకొంది. పట్టభద్రుల నియోజకవర్గాల్లో ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసిన సీఎం చంద్రబాబు

మిగతా 2

# ఫైబర్ మంటలు

## చైర్మన్ వర్సెస్ ఎండీ.. సర్కారు సపోర్టు ఎవరికి?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీ ఫైబర్ నెట్ లో చైర్మన్ జీవీ రెడ్డి, ఎండీ దినేశ్ కుమార్ మధ్య వివాదంతో కూటమి ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిపోయిందనే టాక్ వినిపిస్తోంది. ఈ ఇష్యూలో ఎవరిని సపోర్టు చేయాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో సీనియర్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ప్రభుత్వం రంగంలోకి దింపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రిక వంటి ఫైబర్ నెట్ పై గతం నుంచి ఎన్నోవివాదాలు ఉన్నాయి. ప్రతి ఇంటికి చవక ధరకే ఇంటర్నెట్, టీవీ, ఫోన్ సౌకర్యం కల్పించేందుకు చంద్రబాబు 3.0 ప్రభుత్వంలో ఫైబర్ నెట్ తీసుకువచ్చారు. వైసీపీ పాలనలో ఫైబర్ నెట్ ను నిర్లక్ష్యం చేయడంతో అప్పుల ఊబిలో కూరుపోయింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు 4.0 సర్కారులో ఫైబర్ నెట్ కు పూర్వ వైభవం తెద్దామని భావించారు. కానీ, సంస్థను జోడెద్దుల్లా నడపాల్సిన చైర్మన్, ఎండీ మధ్య అనూహ్యంగా వివాదం తలెత్తడం ప్రభుత్వ పెద్దలకు తలనొప్పిగా మారింది. ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డికి సబ్జెక్టు మీద మంచి పట్టుఉంది. ఉన్నత విద్యావంతుడైన జీవీ రెడ్డి తనపై నమ్మకంతో చంద్రబాబు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చాలని

మిగతా 2

# మాటల్లేవ్..చేతలే!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్.. అసెంబ్లీకి రావాలని నిర్ణయించుకున్న దరిమిలా.. ఆయన ఎన్నిరోజులు వస్తారు? ఏం చేస్తా రు? అనే చర్చ తెరమీదికి వచ్చింది. వాస్తవానికి సోమవారం(ఫిబ్రవరి 24) నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. తొలిరోజు మండలి, శాసన సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు మాత్రమే జగన్ అండ్ కో హాజరుకానున్నారు. కానీ, ఆ తర్వాత.. రోజుల సంగతేంటి? అనేది మాత్రం వైసీపీ వెల్లడించలేదు. దీనిని బట్టి తొలిరోజు వెళ్లినా.. మాటలు ఉండవు. ఇక, ఉండేదల్లా.. మౌనంగా కూర్చుని గవర్నర్ ప్రసంగాన్ని వినడమే. అయితే.. ఇలా మౌనంగా కూర్చుని, గవర్నర్ ప్రసంగాన్ని వినేందుకే జగన్ ఆయన ఎమ్మెల్యేలు వస్తున్నారా? అంటే.. డౌటే! ఎందుకంటే.. గతంలోనూ కూటమి హయాంలో జరిగిన మధ్యంతర బడ్జెట్ సమావేశాలకు వచ్చిన జగన్ ఆయన ఎమ్మెల్యేలు.. రచ్చ చేశారు. అప్పట్లో వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ.. నల్లబ్యాడ్జీలు ధరించి.. నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పెద్ద ఎత్తున మందీమార్బలంతో



వచ్చిన జగన్.. సుమారు రెండు కిలో మీటర్ల వరకు పాదయాత్ర చేశారు. అనంతరం.. అసెంబ్లీ వద్ద.. ఓ పోలీసుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మధుసూదన్‌రావ్.. గుర్తుపెట్టుకుంటా!" అని జగన్ అన్న మాటలు అప్పట్లో వివాదానికి దారితీశాయి. ఇక, ఇప్పుడు కూడా అదే తరహా పరిస్థితులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రైతుల సమస్యలు, విద్యార్థుల సమస్యలు ఉన్నాయి. అదేసమయంలో సూపర్ సిక్స్ అమలు చేయడం లేదన్న వాదన కూడా విపక్షం వైసీపీ చెబుతోంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాల

మిగతా 2

# బీఆర్ఎస్‌లో సీఎం..సీఎం స్ట్రాటజీ !

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో సీఎం పదవికి ఉన్న క్రేజ్ ఏ పదవికి ఉండదు. ఎవరు కొత్త పార్టీ పెట్టినా..ఉన్న పార్టీలో ఎదగాలన్న అందరి చూపు సీఎం కుర్చీపైనే. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో సీఎం పదవికి ఉన్న పవర్ అలాంటిది. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్..ఇలా పలువురు సీఎం పదవికి వన్నె తెచ్చారు. ఆ పదవికి ఉన్న క్రేజ్ ను మరింత పెంచేశారు. అందుకే ప్రతీ రాజకీయ నాయకుడి కల సీఎం అనిపించుకోవడమే. మన రాష్ట్రాల్లో సీఎం పదవికి ఎంత క్రేజ్ ఉంటుందంటే..1996-98 ప్రాంతంలో చంద్రబాబుకు పీఎం అవకాశం వచ్చింది. అయినా నాకు పీఎం పదవి వద్దు..ఏపీకి సీఎంగానే ఉంటానని ఆయన తేల్చి చెప్పేశారు. ఆ తర్వాత ఆ పదవిని దేవెగౌడ అధిష్ఠించారు. అందుకే మన సౌత్ రాష్ట్రాల్లోని నాయకులంతా సీఎం కావాలని పరితపిస్తుంటారు. సీఎం..సీఎం అని స్లోగన్స్ తో హోరెత్తించాలని క్యాడర్ కు సూచిస్తుంటారు. ప్రస్తుతం



మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## విద్యుత్ షాక్!

విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులకు కత్తెర వేసే టైమ్ ఆఫ్ డే టారిఫ్ విధానాన్ని చిరు వ్యాపారులకు సైతం అమలు చేస్తామని ప్రకటించడం దారుణం. తప్పనిసరిగా విద్యుత్‌ను వినియోగించాల్సిన సమయాల్లో చార్జీల మోత మోగిస్తారు. డిమాండ్‌ను బట్టి చార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనుమతి ఇవ్వడం విచారకరం. విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను, రాయితీలను ఇస్తామని తాజాగా బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొన్న విషయం అందరికీ తెలుసు. సంస్కరణల బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరుగులు తీస్తున్న నేపథ్యంలో ఈ టిఒడి చార్జీల విధానం గృహ వినియోగదారుల తలుపు తట్టడానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చు. ఇది శాంపిల్ మాత్రమే! వినియోగదారులు ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగించారని తెలుసుకోవాలంటే స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు తప్పనిసరి కానున్నాయి. రాష్ట్రంలో వాటిని అమర్చే కాంట్రాక్ట్‌ను దక్కించుకున్న అదాని కంపెనీ 59,21,344 మీటర్లను బిగించనుంది. అదాని స్మార్ట్ మీటర్ల కోసమే టైం ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని అమలు చేస్తున్నారని విద్యుత్ నిపుణులు పేర్కొంటున్న విషయం సత్య దూరం కాదు. టిఒడి విధానాన్ని అనుమతించొద్దని ఇఆర్‌సి నిర్వహించిన బహిరంగ విచారణలో సిపిఎంతో పాటు ప్రజాసంఘాలు, పరిశ్రమలు కూడా డిమాండ్ చేశాయి. విద్యుత్ చార్జీలు పెంచబోవడం లేదని, గతంలో ఉన్న చార్జీలో ఎలాంటి మార్పు లేదని ఎపిఇఆర్‌సి ఇన్‌చార్జి చైర్మన్ ఠాగూర్ రామ్ సింగ్ చెప్పడం అర్ధ సత్యమే! ఇది ఆయనకు పాడి కాదు. మూడు డిస్కములు ఏఆర్ఆర్ (రాబడి అవసరాలు)లలో ఇఆర్‌సి అనుమతించిన మేరకు ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసం 12,632.40 కోట్ల రూపాయలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కొత్త ఇంటి నిర్మాణం చేసుకునే వినియోగదారులకు డొమెస్టిక్ టారిఫ్ అమలు చేయడం వారికి ఊరటే! డెవలప్‌మెంట్ చార్జీలో 50 శాతం మాత్రమే చెల్లించి గృహ వినియోగదారులు అదనపు లోడు క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రకటించడం సానుకూల చర్యే కానీ పెద్ద మొత్తంలో వినియోగదార్ల నుండి అదనపు డిపాజిట్లు వసూలు చేస్తారు. ఈ కష్ట కాలంలో అది ప్రజలకు ఇబ్బందే! ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడం, రిలయన్స్, క్రోమా, డి-మార్ట్ తదితర భారీ మాల్స్‌తో ఇప్పటికే చిల్లర వ్యాపారం తీవ్రంగా దెబ్బతిన్నది. ఇప్పుడు టిఒడి పేరిట సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు యూనిట్‌కు 50 పైసల నుండి రూపాయి వరకు అదనపు చార్జీ విధించడం దారుణం. ఆ భారం చిల్లర దుకాణాల కొనుగోలుదార్లపైనే పడుతుంది. కోవిడ్ అనంతరం వ్యాపారాలు పుంజుకోక, మరోవైపు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న చిరువ్యాపారుల సంక్షేమానికి ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టడం మాని ఇలా కరెంటు చార్జీలు పెంచడం తగదు. మోసపూరిత కండిషన్లు పెట్టి విద్యుత్ వినియోగదార్లకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు అంటగట్టే కుట్ర ఇది. కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన ఆర్‌డిఎస్‌ఎస్ షరతులను టిడిపి కూటమి ప్రభుత్వం ఈ విధంగా అమలుకు పూనుకోవడం క్షంతవ్యం కాదు. మోడీ ప్రభుత్వ షరతుల అమలు, మరోవైపున అదానివంటి కార్పొరేట్లకు స్మార్ట్ మీటర్ల ద్వారా లబ్ధి చేకూర్చడమే రాష్ట్ర ప్రభుత్వ విధానంగా ఉంది. గత వైసిపి ప్రభుత్వం బాటలోనే కూటమి కూడా పయనించడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. అధికారం చేపట్టిన ఈ తొమ్మిది మాసాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల విద్యుత్ భారాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం విధించింది. ఇప్పుడు టిఒడి పేరిట విద్యుత్ చార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం అవశ్యం. ఆదాయాలు తరిగి, నిత్య జీవితావసరాల ధరలు పెరగడంతో ఇక్కట్ల పాలవుతున్న ప్రజలపై దొంగదెబ్బ తీసే ఇటువంటి చర్యలను జనం వ్యతిరేకించడం, నిరసనలు తెలపడం సహజం. ఆ పరిస్థితిని నివారించడం సర్కారు చేతుల్లోనే వుంది. విజ్ఞతతో వ్యవహరించాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## చైనాలో మరో కొత్త వైరస్

HKU5-CoV–2గా నామకరణం చేసింది చైనా పరిశోధన బృందం. చైనాలోని ప్రముఖ వార్తా పత్రిక సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ ఈ వివరాలను వెల్లడించింది. చైనాకు చెందిన పరిశోధకురాలు షీ జెంగ్లీ.. ఈ పరిశోధక బృందానికి హెడ్ గా ఉన్నారు. ఈమెను బ్యాట్ ఉమెన్ గా పిలుస్తారు. ఈ వైరాలజీలో విశేష ప్రతిభ కలిగి ఉన్నారు. ఈమె జరిపిన పరిశోధనల్లోనే గబ్బిలాల్లో HKU5-CoV–2 వైరస్ ఉన్నట్లు గుర్తించారు. ఈ వైరస్ మైర్బెకోవైరస్‌తో పాటు ప్రాణాంతక మెర్స్–కోవ్ రకానికి చెందినదిగా కనుగొన్నారు. గబ్బిలాల నుంచి పుట్టిన హెచ్‌కేయూ5–కోవ్–2 వైరస్ కూడా కొవిడ్–19 మాదిరిగానే రిసెప్టర్ ద్వారా మనుషుల్లోకి ప్రవేశిస్తున్నట్లు గుర్తించారు. అంటే కొవిడ్–19 తరహాలోనే మరో మహమ్మారి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. కొవిడ్–19 నియంత్రణ కోసం అప్పట్లో పాటించిన జాగ్రత్తలే ఇప్పుడు కూడా పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే మరికొంతమంది మాత్రం అలాంటిదేమీ లేదని.. భయాందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు.

## ట్రూడో చేతిలో భంగపడ్డ ట్రంప్

ఆసక్తిగా మారింది. బోస్టన్ వేదికగా 4 నేషన్స్ ఫేస్–ఆఫ్ ఐస్ హాకీ టోర్నమెంట్‌లో రెండు దేశాల జట్లు ఫైనల్ పోరుకు దిగాయి. మ్యాచ్‌కు ముందు ట్రంప్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేస్తూ.. "త్వరలోనే మన 51వ రాష్ట్రంగా మారే కెనడాపై గ్రేట్ అమెరికా హాకీ జట్టు విజయం సాధిస్తుందని విశ్వసిస్తున్నా" అని వ్యాఖ్యానించారు. అయితే ఫైనల్ పోరులో అమెరికా జట్టు నిరాశ చెందాల్సి వచ్చింది. కెనడా జట్టు అదిరిపోయే ప్రదర్శన కనబరిచి విజయం సాధించింది. ఈ విజయంతో ఉత్సాహంతో నిండిపోయిన కెనడియన్లు ట్రంప్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. ముఖ్యంగా, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఘాటు వ్యాఖ్యలు చేశారు. మ్యాచ్ అనంతరం తన ఎక్స్ ఖాతాలో ట్రంప్‌కు కౌంటర్ ఇస్తూ.. "మీరు మా దేశాన్ని తీసుకోలేరు.. మా గేమ్‌ను కూడా తీసుకోలేరు" అంటూ ఘాటుగా స్పందించారు. ట్రూడో వ్యాఖ్యలు కెనడియన్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపగా, అమెరికా అభిమానుల్లో నిరాశను మిగిల్చాయి. హాకీ కెనడాకు గర్వప్రదమైన క్రీడగా పరిగణించబడుతుంది. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కెనడియన్లలో ఆగ్రహాన్ని రేపాయి. హాకీ మ్యాచ్ కేవలం ఆట మాత్రమే కాకుండా, రెండు దేశాల మధ్య రాజకీయం కూడా కలిసిపోయినట్లు కనిపించింది. ఈ మ్యాచ్ విజయం కెనడా జట్టుకు గొప్ప గౌరవాన్ని తెచ్చిపెట్టింది. అమెరికా–కెనడా మధ్య ఉత్కంఠ భరితమైన మ్యాచ్ మాత్రమే కాకుండా, రాజకీయంగా కూడా మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఈ తతంగం హాకీ అభిమానులను మాత్రమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ విశ్లేషకులను కూడా ఆకర్షించింది. ఇది కేవలం ఒక గేమ్ కాదు.. రెండు దేశాల మధ్య మౌనంగా కొనసాగుతున్న రాజకీయ పోరుకు ఒక సంకేతంగా మారింది!

## సత్తా చాటిన అదాని

ముగిసిన త్రైమాసికంలోనే 17.2 శాతం వృద్ధిని సాధించి.. రూ. 22,823 కోట్లకు చేరుకుంది. అంతకుముందు ఆదాయంతో పోల్చుకుంటే ఈబీఐటీడీఏ వృద్ధి రేటు 21.3 శాతం నమోదైంది. ఇది– అదాని గ్రూప్ పురోగమనంలో ఉన్న స్థిరత్వానికి ఓ ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ వృద్ధికి కీలకంగా వ్యవహరించింది– మౌలిక సదుపాయాల పోర్ట్‌ఫోలియో. ఇందులో అదానీ ఎంటర్‌ప్రైజెస్ కింద సౌర, పవన విద్యుత్, విమానాశ్రయాలు, రోడ్లు.. వంటివి ఉన్నాయి. ఈ సెగ్మెంట్ మొత్తం కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాలతో పోల్చుకుంటే 45 శాతం మేర వార్షిక వృద్ధిరేటును సాధించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గత 12 నెలల కాలంలో 33.3 శాతం వృద్ధిని రికార్డ్ చేశాయి. దేశంలో అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల రంగం సామర్థ్యం ఏమిటో ఈ ఫలితాలు ప్రస్ఫూటింపజేశాయి. అదానీ గ్రూప్ ఆర్థిక క్రమశిక్షణ, నిబద్ధతకు ఈ పెరుగుదల అద్దం పట్టినట్టయింది. 2024 సెప్టెంబర్ 30 నాటికి అదాని గ్రూప్ రూ. 53,024 కోట్ల నగదు నిల్వలను కలిగి ఉంది. ఇది వచ్చే 28 నెలల్లో రుణ మొత్తాలను తీర్చడానికి అవసరమైన వెసలుబాటును కల్పించినట్టయింది. ఈ సంఖ్య గ్రూప్ స్థూల రుణంలో 20.5 శాతం. ప్రస్తుతం రూ. 5.53 లక్షల కోట్లుగా ఉన్న గ్రూప్ ప్రాపర్టీ.. మూడు దశాబ్దాల వ్యూహాత్మక విస్తరణలో ఓ భాగం. స్థూల రుణం రూ. 2.58 లక్షల కోట్లు కాగా నికర రుణం రూ. 2.05 లక్షల కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో స్థూల ఆస్తుల నికర రుణం 2.7 రెట్లు మెరుగుపడింది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2.63 రెట్లు అధికం. అదానీ గ్రూప్ లాభాల్లో 85 శాతం రెవెన్యూ దాని ప్రధాన మౌలిక సదుపాయాల నుండే అందుతోంది. వీటిలో యుటిలిటీస్, రవాణా వంటవి ఉన్నాయి. గ్రూప్ సంస్థల్లో ఫ్లాగ్ షిప్‌గా చెప్పుకొనే ప్రధాన మౌలిక సదుపాయాల పోర్ట్‌ఫోలియో మొత్తం ఈబీఐటీడీఏ 84 శాతం పెరుగుదలకు ఈ సెగ్మెంట్ దోహదపడుతోంది. ఇక పవర్, గ్రీన్ ఎనర్జీ, పోర్టులు, రవాణా వంటి కీలక రంగాల్లో ఆ సంస్థ ఆధిపత్యాన్ని ఈ పోర్ట్‌ఫోలియో మరింత బలోపేతం చేస్తుందనడంలో సందేహాలు అక్కర్లేదు. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్.. ఆ గ్రూప్ విజయాల్లో కీలక పాత్రను పోషిస్తూ వస్తోన్నాయి. అదానీని ప్రపంచ మౌలిక సదుపాయాల రంగంలో అత్యంత శక్తిమంతంగా నిలిపాయి. గత అయిదు సంవత్సరాలలో ఎలాంటి డౌన్‌గ్రేడ్ లేకుండా.. నిరంతర క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్‌ల ద్వారా అసాధారణ ఆర్థిక స్థిరత్వాన్ని సాధిస్తూ వస్తోంది అదాని గ్రూప్. దేశీయంగా %ూూా%–, అంతకంటే ఎక్కువ రేటింగ్ ఉన్న ఆస్తుల నుంచి 75 శాతం ఈబీఐటీడీఏ ఇప్పుడు నమోదు కావడం ఓ మైలురాయిగా చెప్పుకోవచ్చు. దీన్ని బట్టి చూస్తే– అదాని గ్రూప్ సంస్థల క్రెడిట్ ప్రొఫైల్ ఎంత బలోపేతమైందో అర్థం చేసుకోవచ్చు. భవిష్యత్‌లో అదానీ గ్రూప్ సంస్థల పెట్టుబడి ప్రణాళికలు అద్భుతంగా ఉన్నాయి. వచ్చే దశాబ్ద కాలంలో మూలధన వ్యయంలో 100 బిలియన్ల డాలర్లు (రూ. 8 లక్షల కోట్లు) కట్టుబడి ఉందా సంస్థ. ఈ పెట్టుబడిని ప్రధానంగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ నిర్వహిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్, విమానాశ్రయాలు, పునరుత్పాదక శక్తి వంటి రంగాలపైనా దృష్టి సారించినట్టవుతుంది. అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్.. దీనికి తమవంతు సహకారాన్ని అందించనున్నాయి. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్లు, గ్రీన్ ఎనర్జీ.. వంటి రంగాల్లో అదాని గ్రూప్ ఎప్పటికప్పుడు తన బలాన్ని, పట్టును నిరూపించుకుంటూనే వస్తోంది. సరికొత్త ఆవిష్కరణలకు బాటలు వేస్తోంది

## నన్ను తేలిగ్గా తీస్కోవద్దు

నన్ను తేలిగ్గా తీసుకున్నారు. కానీ, అప్పటి ప్రభుత్వాన్ని పడగొట్టా' అంటూ శిందే వ్యాఖ్యానించారు. కాగా, నాగపూర్ ప్రాంతం మహారాష్ట్ర సీఎం సొంత దేవేంద్ర ఫడణవీస్ సొంత ప్రాంతం. అక్కడే శిందే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అనంతరం శిందే తన వ్యాఖ్యలు కొనసాగిస్తూ.. డబుల్ ఇంజిన్ సర్కారు (తన ప్రభుత్వం) పూర్తివేగంతో పనిచేస్తోందని చెబుతూ.. ఎన్నికల్లో 200 పైగా స్థానాల్లో గెలుస్తామని తాను, ఫడణవీస్ చెప్పామన్నారు. అందుకుతగ్గట్లే 232 సీట్లలో గెలిచామని పేర్కొన్నారు. దీన్ని ఉదాహరిస్తూ 'నన్ను తేలికగా తీసుకోవద్దు. అర్థం చేసుకునే వారికి ఈ సూచన సరిపోతుంది' అని వ్యాఖ్యానించారు. బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్), శివసేన (శిందే)లతో కూడిన మహాయుతి ప్రభుత్వంలో కొంతకాలంగా విభేదాలు ముదిరినట్లు కథనాలు వస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్దుబాటు గురించి కూడా కుమ్ములాటలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శిందేకు, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తో విభేదాలు తలెత్తాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకనే శిందే వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. శిందే మాటలను బట్టి చూస్తే అవసరమైతే తాను ఎంతకైనా తెగిస్తాననే సంకేతం ఇచ్చినట్లుంది. అయితే, మహారాష్ట్రలో బీజేపీకి సాధారణ మెజారిటీకి కాస్త తక్కువగా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎలాగూ ఎన్సీపీ (అజిత్ పవార్) మద్దతు ఉంది. కాబట్టి శిందే ఏమీ చేయలేకపోవచ్చు. అవసరమైతే శిందే పార్టీనే బీజేపీ చీల్చే చాన్సుంది.

## ప్రాణాలిచ్చిన చరిత్ర తమిళులది

ప్రభుత్వం ఎన్ఈపీని అమలు చేయకపోతే రాష్ట్రానికి రావాల్సిన రూ. 2152 కోట్ల సమగ్ర శిక్షా అభియాన్ నిధులను నిలిపివేస్తామని హెచ్చరించారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ స్పందించగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ విషయంపై పరోక్షంగా స్పందించారు. "దేశంలో భాషల పట్ల విభేదాలు సృష్టించవద్దు. అన్ని భాషలకు సమాన గౌరవం ఇవ్వాలి" అని మోదీ వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రభుత్వం భాషాపై రాజీ పడేది లేదని ఇప్పటికే స్పష్టంగా తెలియజేసింది. కమల్‌హాసన్ వ్యాఖ్యలు ఈ ఉద్యమానికి మరింత బలాన్ని ఇచ్చాయి. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఎన్ఈపీ విషయంలో మార్పులు చేస్తుందా లేదా అన్నదే ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. దేశ భవిష్యత్తు దృష్ట్యా, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ సమస్యపై త్వరగా పరిష్కారం కావాలని అనేక మంది కోరుతున్నారు.

## విరిగిన సీట్లో కూర్చోబెడుతారా?

వారికి అసౌకర్యం కలిగించకూడదనే ఉద్దేశంతో తాను విరిగిన సీటులోనే గంటన్నర ప్రయాణించానని కేంద్రమంత్రి తెలిపారు. ప్రయాణికుల నుండి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం సరైన విధానం కాదని కేంద్రమంత్రి మండిపడ్డారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత సేవలు మెరుగుపడతాయని భావించినప్పటికీ, ఇది అపోహగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా ప్రయాణికుల కోసం తగిన చర్యలు తీసుకుంటుందా, లేక వ్యాపార లాభాల కోసమే పరిమితం అవుతుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రికి కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని సంస్థ ప్రకటించింది. 1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించింది. అయితే, స్వాతంత్ర్యం వచ్చాక 1953లో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయీకరించారు. 69 సంవత్సరాల పాటు ప్రభుత్వ యాజమాన్యంలో కొనసాగిన ఎయిర్ ఇండియా 2022లో మళ్లీ టాటా గ్రూప్‌కు అధికారికంగా అప్పగించబడింది. అయితే, ఈ సంస్థ ఆధునీకరణలో ఇంకా కొన్ని సమస్యలు ఎదురవుతున్నట్లు తాజా సంఘటనలు సూచిస్తున్నాయి. ఒకే కేంద్రమంత్రి స్వయంగా విమానయాన సంస్థపై విమర్శలు చేయడం, ప్రజలకు అందే సేవల నాణ్యతపై ప్రధానమైన ప్రశ్నలను లేవనెత్తింది. ఎయిర్ ఇండియా ఈ అంశాన్ని ఎంతవరకు చక్కదిద్దుతుందో, ప్రయాణికుల విశ్వాసాన్ని ఎలా చూరగొంటుందో చేసుకుంటుందో చూడాలి.

## అధిష్టానం ఎవరి పక్షం ..!

ఒక విధంగా కూలగొట్టాలన్నది అఖిల ప్రియ రాజకీయ ఉద్దేశం. కానీ, ఇది ముందుకు సాగడం లేదు. రోడ్డును ఆక్రమించి కట్టారని చెబుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. పైగా.. ఏవీని నియోజకవర్గంలో ఉండకుండా చేసేందుకు కూడా.. అఖిల ప్రయత్నాలు చేస్తున్నారని సుబ్బారెడ్డి వర్గం ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే తరచుగా అఖిల ప్రియ ధర్నాలు, నిరసనలతో సంచలనాలకు దిగుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లో అఖిల ప్రియను ఓడించేందుకు సుబ్బారెడ్డి ప్రయత్నించారన్న వాదన ఉంది. ఈ నేపథ్యం ఇద్దరి మధ్య వివాదాన్ని మరింత పెంచింది. కట్ చేస్తే.. అధిష్టానం మాటేంటి? అనే చర్చ తెరమీదికి వస్తుంది. ఈ విషయానికి వస్తే.. టీడీపీ అధిష్టానం ఏమీ చెప్పడం లేదు. పైకి మౌనంగా ఉండడం కూడా గమనార్హం. అయితే.. అంతర్గతంగా మాత్రం ఏవీ సుబ్బారెడ్డి వైపే టీడీపీ అధిష్టానం చూస్తోంది. అఖిల ప్రియది ఆధిపత్య పోరుగా నాయకులు భావిస్తున్నారు. పైగా.. సుబ్బారెడ్డికి పార్టీలోని ముఖ్య నాయకుడు, పొలిట్ బ్యూరో సభ్యుడితో వియ్యం ఉండడం.. ఆయనకు, సీఎం చంద్రబాబుకు మధ్య అవినాభావ సంబంధాలు కూడా ఉండడం కలిసివస్తోంది. దీంతో అధిష్టానం దాదాపు ఏవీ వైపే మొగ్గు చూపుతోందని అంటున్నారు పరిశీలకులు.

## టెన్షన్‌లో కూటమి

ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిస్థితుల పైన కూటమి పార్టీల కేడర్ ను అలర్ట్ చేస్తున్నారు.

చంద్రబాబు అలర్ట్

భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలకు ఎన్నికల్లో గెలుపు సవాల్ గా మారుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగ కల్పన.. డీఎస్సీ నిర్వహణ అమలు పైన ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చింది. అదే సమయంలో క్షేత్ర స్థాయిలో కూటమి పార్టీల మధ్య సమన్వయం లోనూ లోపం కనిపిస్తోంది. 2024 ఎన్నికల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేసిన గోదావరి – క్రిష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలోనే ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగు తున్నాయి. గుంటూరు–కృష్ణాజిల్లాల పరిధిలో నాయకుల సమన్వయం కొరవడడినట్లు నివేదిక లు చంద్రబాబుకు అందినట్లు సమాచారం. దీంతో, మూడు పార్టీల నేతలతో చంద్రబాబు పలు మార్లు టెలికాన్ఫిరెన్స్ నిర్వహించి మార్గనిర్దేశం చేసారు.

మంత్రులకు సవాల్

క్రిష్ణా – గుంటూరు నియోకవర్గం నుంచి పోటీలో ఉన్న టీడీపీ అభ్యర్థికి కొందరు కూటమి నేతల నుంచే సహకారం లేదనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ ఎన్నికల్లో వైసీపీ పోటీలో లేదు. కానీ, పీడీ ఎఫ్ అభ్యర్దులు గట్టి పోటీ ఇస్తు న్నారు. ఇక, గోదావరి జిల్లాల్లోనూ పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఇక్కడ టీడీపీ అభ్యర్థిగా పేరాబత్తు ల రాజశేఖర్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. పేరాబత్తులకు మాజీ ఎంపీ హర్షకుమార్ తనయుడు తో పాటుగా ఇతరులు గెలుపు కోసం గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రతి ఎన్నికా పరీక్షవంటిదేనని...మూడు పార్టీల అభ్యర్థులు కలిసి కట్టుగా పనిచేయాలని నిర్దేశించారు. ఇక.. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల మంత్రులకు గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. దీంతో.. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల పై ఉత్కంఠ కొనసాగుతోంది.

## ఫైబర్ మంటలు

ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నుంచి ఫైబర్ నెట్ ప్రక్షాళనకు అనేక అడుగులు వేశారు జీవీ రెడ్డి. ఆయనకు ప్రభుత్వం కూడా అన్ని విధాల సహకరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ కూడా జీవీ రెడ్డిని ప్రోత్సహించారు. అయితే తన ప్రయత్నాలకు అధికారులు గండి కొడుతున్నారని రగిలిపోతున్న జీవీ రెడ్డి.. మీడియా సాక్షిగా బరెస్ట్ కావడం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందంటన్నారు. ప్రభుత్వంలో అంతర్గతంగా చర్చించుకోవాల్సిన విషయాన్ని రచ్చ చేయడంపై ప్రభుత్వానికి షాక్ ఇచ్చినట్లైంది. అయితే చైర్మన్ జీవీ రెడ్డి నిబద్ధత, పార్టీ పట్ల అంకితభావం వల్ల ఆయనను ఏమీ అనలేకపోయింది. ఎండీ దినేష్ కుమార్ పై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం తరఫున మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారని చెబుతున్నారు. నిన్న మంత్రి జానర్దన్ రెడ్డితో జీవీ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తన ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పించడంతో ఆయన ఈ విషయాన్ని సీఎంకి నివేదిస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు ఐఏఎస్ అధికారి, ఫైబర్ నెట్ ఎండీ దినేష్ కుమార్ ను కూడా మంత్రి వివరణ కోరారు. అయితే తనపై చైర్మన్ చేసిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు కొంత సమయం కావాలని ఆయన మంత్రిని కోరినట్లు చెబుతున్నారు. ఐఅండ్ఐ కార్యదర్శి యువరాజుతో కలిసి మంత్రిని కలిసిన ఎండీ దినేష్ కుమార్ చైర్మన్ చేసిన ఆరోపణలకు తాను బాధ్యుడిని కానని మౌఖికంగా చెప్పినట్లు తెలుస్తోంది. జీఎస్టీ, ఆదాయ పన్ను వ్యవహారాలను కన్సల్టెన్సీ చూస్తుందని, అందులో తన పాత్ర ఏమీ ఉండదని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఎండీ ఏం చెప్పాలన్నా లిఖితపూర్వకంగా ఇవ్వాలని మంత్రి సూచించినట్లు చెబుతున్నారు. అయితే ఫైబర్ నెట్ వివాదం ఏపీ ప్రభుత్వంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒకపక్క పార్టీ నేత, మరోవైపు ఐఏఎస్ అధికారి ఉండటంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చైర్మన్ ఆదేశాలను ఎండీ పాటించకపోవడం కరెక్టు కాదని కొందరు అంటుంటే.. తమ అధికారాలను గుంజుకునే ప్రయత్నం చేస్తే ఎలా ఆమోదిస్తామంటూ ఐఏఎస్ వర్గాలు వాదిస్తున్నట్లు చెబుతున్నారు. విషయం ఏదైనా అంతర్గతంగా చర్చించాల్సింది పోయి ఇలా నేరుగా మీడియాకు ఎక్కడం కరెక్టు కాదని ఐఏఎస్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు. కాగా, ఫైబర్ నెట్ వివాదం కూటమి సర్కారులో సెగలు పుట్టిస్తోంది. రాష్ట్రంలో ఫైబర్ నెట్ ఒక్కటే కాకుండా పలు కార్పొరేషన్ వ్యవహారాల్లో ఈ తరహా వివాదాలు రేగుతున్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందని అంటున్నారు. యువకుడు, విద్యావంతుడు, పైగా న్యాయవాది అయిన జీవీ రెడ్డి ఈ విషయంలో బహిరంగంగా స్పందించడంతో మిగిలిన చైర్మన్లు కూడా తమ బాధలను పార్టీ దృష్టికి తీసుకువెళుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తమకు పదవులిచ్చినా, అధికారం లేకపోవడంతో ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నామని కొందరు వాపోతున్నారంటున్నారు. మరోవైపు ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి విమర్శలు చేసిన ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మనుగా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది అక్టోబరులో విజయవాడలో డ్రోన్ ప్రదర్శన నిర్వహించి ఐదు గిన్నిస్ రికార్డులు నమోదు చేశారు. ఈ సమయంలో ఐఏఎస్ దినేష్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారు. అయితే ఫైబర్ నెట్ వ్యవహారంలో ఆయన సహకరించడం లేదన్న ఆరోపణలతో ప్రభుత్వం ఇరకాటంలో పడింది. గతంలో సీఎం ప్రశంసలు అందుకున్న అధికారి.. ఇలా ఎందుకు చేస్తున్నారంటూ ఆరా తీస్తోంది. ఏదిఏమైనా ఈ వివాదం మరింత ముదరకముందే ముగింపు చెప్పాలనే ఆలోచనతో ప్రభుత్వం చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## మాటల్లేవ్..చేతలే!

తొలిరోజు వచ్చి.. రచ్చ చేసి.. వెళ్లిపోవాలన్నదే ప్లానా? అనే సందేహాలు తెరమీదికి వచ్చాయి. గతంలోనూ.. గవర్నర్ ప్రసంగం కాయితాలను చింపేసి అక్కడే పడే మధ్యలోనే సభ నుంచి వాకౌట్ చేశారు. సేమ్ టు సేమ్ ఇప్పుడు కూడా అదే సీన్ రిపీట్ అయ్యే అవకాశాన్ని కొట్టిపారేయలేమని అంటున్నారు. ఇదిలావుంటే.. జగన్ సభలకు రాడు అన్న అపవాదును తొలగించుకోవడం.. తన సభ్యత్వాన్ని, తన పార్టీ నేతల సభ్యత్వాన్ని కూడా కాపాడుకునేందుకు ఒక్క రోజైనా అటెండ్ అయితే బెటర్ అన్న ఆలోచనలో ఉన్నారన్నది రాజకీయ వర్గాలు చెబుతున్న మాట. మరి ఏం జరుగుతుందో చూడాలి.

కమ్మ వర్గం సానుభూతిపై జగన్ కన్ను.. !

రాదని తెలిసినా ప్రయత్నం చేయడం.. సహజం. రాజకీయాల్లో అయితే .. ఈ ప్రయత్నాలు మరింత ఎక్కు వగానే జరుగుతాయి. ఏమో లక్కుంటే లభిస్తుందన్న ఆశ నాయకులు, రాజకీయ పార్టీల్లోనూ కనిపిస్తుంది. అలానే.. కమ్మ సామాజిక వర్గాన్ని తనవైపు తిప్పుకొనే ప్రయత్నంలో భాగంగా వైసీపీ అధినేత ప్రయత్నాలు చేస్తున్నారు.వాస్తవానికి టీడీపీకి మాత్రమే పరిమితమైన ఈ ఓటు బ్యాంకును సొంతం చేసుకునేందుకు గతంలోనూ జగన్ ప్రయత్నించారు. కొడాలి నానీ వంటివారికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా కమ్మలను తన వైపు చూసే విధంగా ప్రయత్నించారు. కానీ.. అదేసమయంలో చంద్రబాబు విషయంలో జగన్ వ్యవహరించిన తీరు అనేక విమర్శలకు అవకాశం కల్పించింది. అంతేకాదు.. కమ్మ సామాజిక వర్గం మొత్తం ఏకమై... వైసీపీకి వ్యతిరేకంగా చక్రం తిప్పి.. చంద్రబాబును అధికారంలోకి తీసుకువచ్చే ప్రయత్నంలో సక్సెస్ కూడా అయింది. ఆ తర్వాత.. కూడా కమ్మలు వైసీపీకి వ్యతిరేకంగానే పనిచేస్తూ వచ్చారు. కొన్నాళ్ల కిందట కమ్మ సామాజిక వర్గానికి చెందిన మాజీ అధికారి ఒకరు వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడిం చేందుకు కమ్మలు ఐక్యంగా ఉండాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమవైపు కమ్మ సామాజిక వర్గం తిరుగుతుందా? మొగ్గు చూపుతుందా? అనే విషయాన్ని పక్కన పెట్టి.. కమ్మల్లో ఉన్న వ్యతిరేకతను తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు జగన్. సహజంగా.. కమ్మలపై జగన్ అనేక ఆరోపణ లు చేశారు. పరిశ్రమలు కూడా రాకుండా వ్యవహరించారన్న అపప్రదను మూటగట్టుకున్నారు. ఇలాంటి సమయంలో ఇప్పుడు.. కమ్మలను ఆకర్షించేందుకే ఆయన జైల్లో ఉన్న వల్లభనేని వంశీని పరామర్శించారన్న చర్చ సాగుతుండడం గమనార్హం. అంతేకాదు.. దేవినేని అవినాష్, కొడాలి నాని వంటి వారిని ముందు పెట్టుకుని మీడియా సమావేశం నిర్వహించడం వెనుక కూడా.. జగన్ కమ్మలకు వ్యతిరేకం కాదు.. కేవలం టీడీపీకే రాజకీయంగా వ్యతిరేకమన్న సంకేతాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని మేధావులు చెబుతున్నారు. తద్వారా ఓటు బ్యాంకు వస్తుందా? లేదా? అన్నది పక్కన పెడితే.. కమ్మల్లో సానుభూతిని కొంత వరకైనా నిలుపుకొనే ప్రయత్నం అయితే చేస్తున్నారన్నది వైసీపీ టాక్.

## బీఆర్ఎస్‌లో సీఎం..సీఎం స్ట్రాటజీ !

బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా దూకుడుగానే వెళ్తోంది. మాజీ సీఎం కేసీఆర్ సైతం లైవ్ లోకి వచ్చేశారు. కేటీఆర్, హరీశ్ రావు, కవిత..ఎవరికీ వారు పార్టీ కార్యక్రమాల్లోనూ, అధికార పక్షంపై విరుచుకుపడడంలోనూ ముందుంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రతీరోజు యాక్టివ్ గా కార్యక్రమాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లో తప్పిదాలను దొరకపుచ్చుకుని కౌంటర్ లు ఇవ్వడం, ప్రజల్లోకి వెళ్లడం లాంటివి చేస్తున్నారు. ఇదంతా బాగానే ఉన్నా బీఆర్ఎస్ లో సీఎం నినాదాలు మాత్రం అందరినీ గందరగోళానికి గురిచేస్తున్నాయి. మొన్న తెలంగాణ భవన్ కు కేసీఆర్ వస్తే సీఎం..సీఎం అంటూ క్యాడర్ హోరెత్తించారు. ఇక కేటీఆర్ ఏ పార్టీ కార్యక్రమానికి వెళ్లినా.. ఏ మీటింగ్ కు వెళ్లినా "సీఎం...సీఎం" అంటూ అదే కార్యకర్తలు నినదిస్తున్నారు. ఇక కవిత ఎక్కడికి వెళ్లినా సీఎం..సీఎం అంటూ స్లోగన్స్ ఇస్తున్నారు. మరి ఇంతకీ ఇందులో మర్మమేమిటో అర్థం కాదు. వాస్తవానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..ఎక్కడికి వెళ్లినా రాబోయే ఎన్నికల్లో గెలుపు తమదేనని..కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని జోస్యం చెబుతున్నారు. కవిత సైతం అదే చెబుతున్నారు. మరి బీఆర్ఎస్ లో ఏం జరుగుతోంది..? ఇక హరీశ్ రావు సీఎం నినాదాలు చేయించుకోకపోయినా..ఆయన అభిమానులు అదే కోరుకుంటున్నారు కానీ బయటకు మాత్రం నినాదాలు చేయడం లేదు. రాబోయే ఎన్నికల్లో గెలిస్తే కేసీఆరే సీఎం అవుతారని అంతా చెబుతున్నప్పుడు కేటీఆర్, కవిత..సీఎం స్లోగన్స్ ను ఎందుకు వారించడం లేదనే ప్రశ్న తలెత్తుతోంది. సీఎం స్లోగన్స్ ను కేసీఆరే వారిస్తుంటారు అప్పుడప్పుడు. కానీ యువ నాయకత్వం మాత్రం సీఎం స్లోగన్స్ ను వారించడం కాదు కదా ఇంకా హోరెత్తించేలా క్యాడర్ ను ఎంకరేజ్ చేసినట్టు కనపడుతోంది. అయితే సీఎం స్లోగన్స్ వెనక స్ట్రాటజీ లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో కేసీఆర్ తర్వాతి స్థానం లేదా కేసీఆర్ తర్వాత పార్టీ పగ్గాలు స్వీకరించి సీఎం పదవిని చేపట్టేందుకు భవిష్యత్ ప్రణాళికే ఈ స్లోగన్స్ అంటున్నారు. నిజానికి కేసీఆర్ తన తర్వాతి స్థానం ఎవరిది అని చెప్పకపోయినా.. వర్కింగ్ ప్రెసిడెంట్ గా లేదా తనయుడిగా కేటీఆర్ కే ఆ స్థానం అని సగటు ఓటరు..సగటు బీఆర్ఎస్ కార్యకర్త భావిస్తున్నారని చెప్పడంలో ఎలాంటి డౌట్ లేదు. కేసీఆర్ మాత్రం కేటీఆర్, హరీశ్ రావు, కవితలను ముగ్గురిని ప్రోత్సహిస్తున్నట్టుగానే కనిపిస్తుంది. ఈ తరుణంలో సీఎం స్లోగన్స్ తో క్యాడర్ లో కాస్త గందరగోళమైతే ఉన్నట్టు కనిపిస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఎవరో ఒకరిని సీఎంగా చూపించి ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. ఆ విషయంలో ఏమాత్రం డౌట్ ఉన్న పార్టీకి పెద్ద దెబ్బ తగిలే అవకాశం ఉంది. అధికార కాంగ్రెస్ ను ఎదుర్కొని..బీఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే కేసీఆర్ క్రేజ్..ఫేస్ మాత్రమే శరణ్యం.

## శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బీవీ కృష్ణారావు శనివారం ద్రాక్షారామ మరియు కోటిపల్లి శివాలయం లను సందర్శించారు. ఈ సందర్భంగా రానున్న శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. ద్రాక్షారామ గంగవరం పోలీసులకు శివరాత్రి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు సూచనలు చేశారు. ఆయన వెంట రామచంద్రపురం డిఎస్పి రఘువీర్,సర్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ గంగవరం ఎస్సై జానీ భాష తదితరులు ఉన్నారు.

## ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన మేధావులు సమావేశం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్పై అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు అధ్యక్షతన మేధావులు సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ కార్యవర్గ సభ్యులు పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు హాజరై బడ్జెట్ పై ప్రసంగించారు నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో మంచి పరిపాలన సాగిస్తుందని అలాగే ఈ రాష్ట్రానికి అనేక నిధులు కేటాయిస్తూ డబల్ ఇంజన్ సర్కార్ తో ముందుకు వెళుతుందని అన్నారు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రము అభివృద్ధి దశలో ప్రయాణిస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి ఇన్చార్జి కర్రీ చిట్టిబాబు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ యళ్ల దొరబాబు బిజెపి అమలాపురం పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు తదితరులు ఉన్నారు.







డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## బోడసకుర్రులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాస్ కలెక్షన్ డ్రైవ్ లో "తడి చెత్త పొడి చెత్త" ఇంటింటికి వెళ్లి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ అధికారిని డి.శాంతలక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి, తడి చెత్త పొడి చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించి శానిటేషన్పై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓ పి ఆర్.డి.నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి దుర్గా శ్రీను, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వ్యాను బోల్తా..! తప్పిన పెనుప్రమాదం...!

### మెరుగైన వైద్యం కోసం ఇద్దరు మహిళలు కాకినాడ ఆసుపత్రికి తరలింపు



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామం పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 47 మంది మహిళలకు కపెనుప్రమాదం తప్పింది. అయితే గాయాలుతో వున్న క్షతగాత్రులకు హూటాహూటీన రామ చంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పింది. వివరాల్లోకి వెళితే తోటపేట నుంచి భట్లపాలిక గ్రామానికి ఒక శుభకార్యం నిమిత్తం సుమారు 47 మంది మహిళలు ప్రైవేట్ వ్యానులో ప్రయాణం చేస్తుండగా,వ్యాను వేగాయమ్మపేట వద్దకు చేరుకోగానే వ్యాన్ టైరు వెనుక భాగం విరిగిపోవడంతో వ్యాన్ బోల్తా పడింది.ఆ వ్యానులో ప్రయాణిస్తున్న 47 మంది మహిళలు తీవ్రంగా గాయపడ్డారు, వారిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు.వెంటనే రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించారు.ఇందులో ఒక ఇద్దరు మహిళలకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించడం జరిగింది. అసలు విషయం ఏంటి అంటే ప్రమాదంలో ప్రాణాపాయం లేనందున అందరూ ఊపిరి తీసుకునే పరిస్థితి నెలకొంది. మిగిలిన క్షతగాత్రులకు రామచంద్రపురం ఏరియా హాస్పిటల్లో అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించారు.ఈ ప్రమాద ఘటన జరిగిన విషయం తెలుసుకున్న మంత్రి సుభాష్ తండ్రి సత్యం వెంటనే రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ కు వెళ్లి ఆసుపత్రి సూపరిండెంట్ డా.ప్రవీణ్ కు ప్రమాదంలో గాయపడిన బాధితులకు సత్వర వైద్యసేవలు అందేలా చేయాలని అప్రమత్తం చేశారు.అయితే క్షతగాత్రులు ఆసుపత్రికి చేరుకోక ముందే సత్యం, తన అనుచరులతో ఏరియా ఆసుపత్రికి చేరుకొని బాధితుల కోసం వైద్య బృందాన్ని అప్రమత్తం చేసి సకాలంలో వైద్య సేవలు అందేలా కృషి చేశారు.ఇక మంత్రి సుభాష్ కూడా విషయం తెలుసుకొని



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు మహిళలను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన వాళ్లకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ లావణ్య కుమారితో మంత్రి సుభాష్ ఫోన్ లో మాట్లాడారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి సుభాష్ తండ్రి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,కూటమి నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు.ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం తెలుసుకొని వైద్య బృందాన్ని అప్రమత్తం చేసిన మంత్రి సుభాష్కు, సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్కు బాధితులు మరియు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## మట్టి మాఫియాకు ఆ లంక భూములు ఆదాయ వనరులు

### అక్రమ మట్టి తోలకాలు నిలిపివేయాలి



**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని జొన్నాడ, మూలస్థాన అగ్రహారం గ్రామాలలోని అసైన్డ్ డి పట్టా లంక భూముల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది అక్రమార్కులు రాత్రి సమయాల్లో భారీ వాహనాల సహకారంతో అక్రమ మట్టిని తరలించుకుపోతున్నారని సోషల్టి బెటర్ లివింగ్ సంస్థ చైర్మన్ తాడి ప్రసాద్, సెక్రెటరీ తాడి బాబ్జి,కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల మాల మహానాడు సెక్రటరీ దడాల చంద్రరావు, మండల నాయకులు గంటా మనోహర్ దాస్ అన్నారు.ఈ మేరకు మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు పండించుకుని జీవనోపాధిని పొందేందుకు పేద రైతులకు ప్రభుత్వం సారవంతమైన లంక భూములను అందిస్తే ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు వస్తున్నాయని రైతులు మట్టిని అమ్ముకుపోతున్నారన్నారు. ఇదే అదునుగా చూసిన మట్టి మాఫియా కు ఆ లంక భూములు ఆదాయ వనరులుగా మారాయఅన్నారు.ఏ రైతులయితే మట్టిని అమ్ముకుంటున్నారో ఆ పట్టా భూములను తక్షణమే రద్దు చేసి,అక్రమ మట్టి తోలకాలు నిలిపివేయాలని కోరారు. తాసిల్దార్ ప్రకాష్ బాబు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

## పిల్లలకు చదువు క్రమశిక్షణతో పాటు ఆటలు తగిన వ్యాయామం అవసరం

### - కొత్తపేట ఎస్సై జి.సురేందర్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలు ఆడాలని అప్పుడే విద్యార్థి మానసికంగా అభివృద్ధి చెందుతారని కొత్తపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.సురేంద్ర అన్నారు. కొత్తపేట భాష్యం విద్యా సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ కాలేజీ ఆవరణ నందు కోనసీమలో గల భాష్యం విద్యార్థుల ఆటల-పోటీలు శనివారం ప్రారంభమైనవి. ఈ ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్లో పాలకొల్లు, నరసాపురం, మండపేట, అమలాపురం, ముమ్మిడివరం,తాటిపాక, మల్కిపురం, రావులపాలెం, కొత్తపేట భాష్యం విద్యార్థులు పాల్గొన్నారు. సభకు ముఖ్య అతిథులుగా కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర, ప్రముఖ డాక్టర్ ఎస్.వి. గాంధీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జి సురేందర్ మాట్లాడుతూ నేటి పిల్లలు చదువులపై దృష్టి పెట్టి ఆటలు మరిచారని దానివలన ఆరోగ్యకరమైన కొన్ని ఇబ్బందులను కూడా ఎదుర్కొంటున్నారన్నారు. తగిన శారీరిక శ్రమ లేకపోవడం వలన చిన్నతనంలోనే ఊబకాయం,కంటికి కళ్ళజోడు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. పిల్లలకు చదువు క్రమశిక్షణ తో పాటు ఆటలు తగిన వ్యాయామం అవసరమని అన్నారు.చదువుతోపాటు స్పోర్ట్స్ లో రాణించిన కొంతమంది ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల గురించి తెలియజేసి పిల్లలను చైతన్యపరిచారు.మరొక అతిథి డాక్టర్ గాంధీ



మాట్లాడుతూ చిన్నతనం నుండి పిల్లలు ఆటపాటలతో ఉల్లాసంగా గడపాలని మార్షల్ ఆర్ట్సలో ప్రావీణ్యం పొంది శారీరక వ్యాయామం చేయటం వలన ఆరోగ్యంగా ఉంటారని గాంధీ అన్నారు. కొత్తపేట భాష్యం విద్యా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపల్ జె.వి. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎం. లోకేశ్వరరావు, అన్ని బ్రాంచీల ప్రిన్సిపల్స్, పి.ఇ.టిలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉన్న ఒకే ఒక్క రైల్వేస్టేషన్ ద్వారపూడి సమస్యలు పరిష్కరిస్తాను

### - ఎంపీ హరీష్ మధుర్



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కోసం ఎంపి హరీష్ మాధుర్ మండపేట టిడిపి కార్యాలయంకు శనివారం విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ ద్వారపూడి సమస్యలను ద్వారపూడి గ్రామం నాయకులను అడిగి తెలుసుకునీ సమస్యల పరిష్కారాలకు కట్టుబడి ఉన్నానని హరీష్ మధుర్ అన్నారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యరగతపు బాబ్జి మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. కనీసం బోగి నెంబర్ లు తెలిపే డిస్ ప్లే లు పనిచేయడం లేదనీ, మంచినీటి సరఫరా లేదన్నారు. ప్రయాణికులు వేచి వుండే గదులు లేవన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన వస్త్ర వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయం ఉన్నాయని నిత్యం వేలాది మంది ప్రయాణికులు రవాణా కొనసాగిస్తున్నారని తెలియచేస్తూ మరింత సౌకర్యంగా కొన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లను ద్వారపూడి రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయాలని కోరారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ రైల్వే మంత్రిని కలిసి తప్పనిసరిగా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సహకారంతో ద్వారపూడి రైల్వే స్టేషన్ ను ఆధునికరిస్తానని హామీ ఇచ్చారు.

## పేద ధనిక అని తేడా లేకుండా ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్

- అన్నా కేంటిన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో అఖిల
- చుట్టుపక్కల గ్రామాల నుండి విద్య,వైద్య అవసరాలకు వచ్చిన వారికి అన్నా క్యాంటీన్ ఎంత ఉపయోగపడుతుంది
- కేవలం ఐదు రూపాయలకే న్యాయ నిజమైన ఆహారం
- పరిశుభ్రత ఆహార నాణ్యతపై ఆనందం వ్యక్తం చేసిన ఆర్డిఓ అఖిల


**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేద ధనిక తేడా లేకుండా అందరి ఆకలి తీర్చే అక్షయపాత్రగా అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయని ఆహార నాణ్యతపై అధికశాతం మంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ఆర్డీవో దేవరకొండ అఖిల తెలిపారు. రామచంద్ర పురంలో స్థానికంగా పాత బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సందర్శించి ప్రాంగణం, ప్లేట్లు పరిశుభ్రత,ఆహార నాణ్యత,టోకెన్లు జారీ, సకాలంలో క్యాంటీన్ తెరవడం వంటి అంశా లపై ఆరా తీశారు. అయితే ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాంటీన్ నిరుపేదల ఆకలి తీర్చ డంలో ఒక వరంగా మరియు కీలకంగా మారాయన్నారు. వివిధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీన్లను ఆశ్రయించి ఆకలి తీరుస్తుంది అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలిపారు. దిగువ స్థాయి మరియు రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈ క్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యా ర్థులు,పొట్టకూటి కోసం పల్లెల నుంచి, పట్టణాలకు వచ్చే రోజు వారీ కూలీలు. ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడే ఆటో డ్రైవర్లు, ప్రైవేటు ఉద్యోగులు ఇతరులకు అన్న క్యాంటీన్లే ఆకలి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని ఆమె అన్నారు.అల్పాహారమైనా, భోజనమైనా రూ.5 కే అందిస్తుందని, రోడ్డు పక్క టీ తాగాలన్నా కనీసం 10 రూపాయలు వసూలు చేస్తున్నారని అయితే అన్న క్యాంటీన్లలో మాత్రం ఉదయం



అల్పాహారమైనా మధ్యాహ్నం,రాత్రి భోజనమైనా ఆహారం కేవలం 5 రూపాయలకే లభించదని, అక్కడి కొచ్చే వారంతా ముక్త కంఠంతో చెబుతున్నారన్నా రు.నిరాశ్రయులు,పూట గడవని నిరుపేదలు మాత్రమే కాకుండా మధ్య తరగతి వారు కూడా అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.చుట్టుపక్కల గ్రామాల నుండి వైద్య చికిత్సల నిమిత్తం ఆసుపత్రులకు వచ్చే వారు వాటినే ఆశ్రయిస్తున్నారన్నారని, హెూటళ్లకు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు అన్నా క్యాంటీన్లో రూ.5,చాలకపోతే మరో రూ 5 ఇచ్చి మరో టోకెన్ తీసుకొని సంతృప్తిగా ఆకలిని తీర్చుకుంటున్నా వివరించారు. ఒక్కసారైనా అన్న క్యాంటీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు, ఇతర చిరు వ్యాపారులు. తాపీ కార్మికులు, కార్పెంటర్లు, వందలాది మంది విద్యార్థులు గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న వారంతా అన్న క్యాం టీన్లనే ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖర్కు మద్దతుగా రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలలో విస్తృత ప్రచారం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్కు మద్దతుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త కొత్తపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ రాజోలు, పి.గన్నవరం నియోజక



వర్గాలలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యే లు దేవా వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ లతోపాటు పలువురు కూటమి నాయకుల కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారంపై స్థానిక నాయకులతో సమీక్షించారు. అనంతరం పట్టభద్రులైన ఓటర్ల వద్దకు నేరుగా వెళ్లి ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని బండారు శ్రీనివాస్ ఓటర్లను అభ్యర్థించారు.



# తోట త్రిమూర్తులు పరామర్శ

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గైట్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ కెవివి సత్యనారాయణ రాజు మాతృమూర్తి కలిదిండి లక్ష్మీకాంతం (85) మృతి పట్ల శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. శనివారం రాజమహేంద్రవరంలో చైతన్య రాజు నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ మాతృమూర్తి స్వర్గీయ లక్ష్మీకాంతమ్మ ఆణిముత్యా లాంటి సంతతిని సమాజానికి అందించారని రాష్ట్రంలో విద్యావ్యాప్తికి చైతన్యరాజు ఎంతగానో తోడ్పడ్డారని అదేవిధంగా కిమ్స్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఆయన కొనియాడారు.



# హుటాహుటిన రామచంద్రపురం ఏరియా హాస్పిటల్‌కు మంత్రి సుభాష్

## క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలకు ఆదేశాలు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యాను బోల్తా పడిన ప్రమాదంలో గాయపడిన సుమారు 45 మందిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు.రోడ్డు ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే తన తండ్రి వాసంశెట్టి సత్యంను అప్రమత్తం చేసి తక్షణ వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే తన కార్యక్రమాలను అన్ని రద్దు చేసుకొని హుటాహుటిన రామచంద్రపురం ఏరియా హాస్పిటల్‌కు వచ్చి పరామర్శించారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.ప్రవీణ్‌తో కలిసి ప్రమాద సంఘటన జరిగిన తీరు, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఇదొక దురదృష్టకర సంఘటన అన్నారు.





# దీవికెగిసిన మహా వృక్షం

- ఇది ఎటు పడ్డ అందరికీ ప్రమాదమే
- శాఖల సమన్వయ లోపంతో పొంచి ఉన్న ప్రమాదం...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డులో గల ప్రకాశం స్కూల్ కి ఆనుకుని ఉన్న మహా వృక్షం. ఇది ఎటుపడ్డ అంద రికీ నష్టమే, పాఠశాల ఆవర ణలో ఉన్న చెట్టు భవనంపై పడితే స్కూల్ విద్యార్థులకు స్కూలుకి ప్రమాదం జరగవ చ్చునని ప్రభుత్వ ఆస్తికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అదే విధంగా హై టెన్షన్ కరెంటు మెయిన్ వైర్లు కూడా పక్కనే ఉండటంతో ఈ వృక్షం గనుక ఒరిగిపడితే విద్యుత్ శాఖకు తలకు మించి భారమే అవుతుందని రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నడంతో కొంతసేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తేనే ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఈ అవాంఛనీయ ఘటన జరిగితే విద్యుత్ పునరుద్ధరించడానికి పట్టే సమయాన్ని ఊహించుకుని వామ్మో అంటున్నారు. స్కూల్ ఆవరణ లో ఉన్న నివాసితులు గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ లకు ఫిర్యాదు చేయగా వారు అటవీ శాఖ వారికి నివేదిక పంపామని అన్నారు కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, విద్యుత్, విద్యాశాఖ వారు తగు చర్యలు తీసుకుని ప్రాణ ఆస్తి నష్టాలను జరగకుండా చూడాలని కోరుకుంటున్నారు.


# పిల్లి సూర్యప్రకాష్‌ని ఎమ్మెల్యేగా గెలుపొందే వరకు పని చేద్దాం

## గ్రామ, మండల, నియోజకవర్గం స్థాయి వరకు కమిటీలు ఏర్పాట్లు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గ వైయస్ ఆర్‌సీపీ 29 అనుబంధ విభాగాల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం రామచంద్రపురం నియోజ వర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ అనుబంధ విభాగాల అధ్యక్షులు అందరికీ శుభాకాంక్షలు తెలియ జేస్తూ, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి గ్రామ స్థాయి మరియు మండల స్థాయి, నియోజవర్గ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. అలానే మండల కమిటీలు మార్చి 20 లోగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. అలానే శ్యామ్ మాట్లాడుతూ జగన్ ఆశీస్సులతో అనుబంధ విభాగాల అధ్యక్షులు గా నియమితులైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రమశిక్షణతో పని చేసే భవిష్యత్తులో జగన్‌ని మరోసారి ముఖ్యమంత్రిగా మరియు పిల్లి సూర్యప్రకాష్‌ని ఎమ్మెల్యేగా అయ్యేవరకు కంకణం కట్టి పనిచేయాలన్నారు. అనంతరం గంగవరం మండలం కన్వీనర్ పెట్ట శ్రీను మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా యువజన విభాగ అధ్యక్షులుగా నియమితులైన సూర్య ప్రకాష్,రాజ్యసభ ఫ్లోర్‌లీడర్‌గా నియ మితులైన రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ నియోజక వర్గ మహిళా విభాగ అధ్యక్షురాలు ఎల్లమిల్లి సతీష్ కుమారి, మండలం ఎంపీపీ అంబటి భవాని,వాసంశెట్టి శ్యామ్ పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో

# మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా టీడీపీనాయకులు మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెద్దబాబు ఎన్నికల ప్రచారం చేపట్టారు.స్థానిక నాయకులు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు బస్వాప్రసాద్, టీడీపీ నాయకులు మైరాల కనకరావు జనసేన గ్రామంలో ఎన్నికల ప్రచారం నాయకులు గంగిరెడ్ల మణికంఠ ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తూరాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు, గంగిరెడ్ల మణికంఠ,దాసరి రమేష్,పలువురు యన్ డి ఏ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుస్తెలు వద్దు.. పుస్తకాలే ముద్దు

**ఆలూరు, విశ్వం వాయిస్ న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టాలని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్మించారు. హెచ్ఎం సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమని కుప్పగల్లు ఉన్నత పాఠశాల హెచెం చంద్రశేఖర్ అన్నారు.

## 3 నుండి 5 వయస్సుగల పిల్లల్లో అభ్యసనా నైపుణ్యాలను పెంపొందించాలి

## అంగన్వాడీ విద్యార్థుల్లో శృజనాత్మక పెంపొందించండి



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో (3 నుండి 5 వయస్సుగల పిల్లల్లో) అభ్యసనా నైపుణ్యాలను పెంపొందించుటలో శ్రు జనాత్మకతను జోడించాలని మండల అబివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఉచ్చిలిలో మండల విద్యాశాఖాధికారులు 1 & 2 వరప్రసాదరావు, పాచ్చసాహెబ్ ఆధ్వర్యాన జరుగుతున్న జ్ఞానజ్యోతి కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం- 2020 లో భాగంగా ఈ శిక్షణా తరగతులలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అందరు అంగన్వాడీ ఉపాధ్యా యులపై ఉందన్నారు. తదనంతరం ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా తయారుచేసిన మాడ్యూల్లను అంగన్వాడీ ఉపాధ్యాయు లకు అందించారు. ఈ కార్యక్రమంలో డి.అర్.పి. లుగా ఉపాధ్యాయులు పి.కిషోర్‌కుమార్, ఎస్.వరలక్ష్మి, ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజర్లు కుమారి, పద్మ, సర్వశిక్ష సిబ్బంది సుధాకర్, ఆత్మారావు, కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు : తాసిల్దార్



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏలేశ్వరం ఇంచార్జ్ తహసిల్దార్, ఏ ఈ ఆర్ ఓ కె కుశరాజ్ తెలిపారు. మండలంలో 1921 మంది వాటర్లు ఉండగా మూడు బూతు లలో ఎన్నికలు జరుగుతాయి అన్నారు. నెంబర్ 16 వ బూతు ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం, 17 వ బూతు రమణయ్యపేట ఎంపీపీ స్కూల్, 18 వ బూతు ఎర్రవరం ఎంపీపీ స్కూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క వాటర్ కు బూత్ నెంబరు, సీరియల్ నెంబర్ తో కూడిన స్లిప్పు లను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పార్టీకి పూర్వ వైభవం తీసుకు వద్దాం: ముద్రగడ

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో వైకాపా పార్టీకి పూర్వం వైభవం తీసుకొద్దామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పార్టీ నేత శిడగం వెంకటేశ్వరరావు నివాసంలో ముద్రగడ గిరిబాబు నగర వైసిపి కౌన్సిలర్ల ను కలిశారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడం ద్వారా ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాల న్నారు. అనంతరం మండలంలోని సి .రాయవరం, రమణయ్య పేట గ్రామాల్లో గిరిబాబు పర్యటించారు. గిరిబాబు వైసిపి కార్యకర్తలు నాయకులను కలిసి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కౌన్సిలర్లు బదిరెడ్డి



గోవింద్, సామంతుల సూర్య కుమార్, సుంకర రాంబాబు, సర్పంచ్ ములగపాటి సునీత రమేష్ రాజు, వాగు బలరాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ

# ఎంతగానో దోహదం చేస్తుంది



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం నందు “స్కౌట్ డే” సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో మార్చ్ పాస్ట్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.విద్యార్థులలో సేవా భావం మరియు క్రమశిక్షణను పెంపొందించేందుకు ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని పాఠశాల ప్రధానో పాధ్యాయిని వి.శాంతి సునీత తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ ప్రభుత్వం నుండి 32 మంది స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులకు యూనిఫాం అందజేయడం జరిగిందని,మరొక 32 మంది విద్యార్థులకు మహేంద్రవాడ గ్రామానికి చెందిన దాత కర్రి వీరవెంకట సత్యనారాయణ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో సమకూర్చడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం డివిజన్ డివైఈవో పి. రామలక్ష్మణమూర్తి, రాయవరం మండల విద్యాశాఖాధికారి వై. సూర్యనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ శ్రీ దేవిశెట్టి కోటేశ్వరరావు, స్కౌట్ మాస్టర్ దేవరకొండ సుబ్బారావు, గైడ్ కెప్టెన్ బి.లిల్లీ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

## - జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సర్వేంద్రియానా నయనం ప్రధానమని, అన్ని ఇంద్రి యాలలో కళ్ళు ప్రధానమైనవని కంటి ప్రాముఖ్యతను గుర్తెరిగి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ అంధత్వ దృష్టిలోపాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాతి ఉద్యోగులకు పిలుపు నిచ్చారు శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు కలెక్టరేట్ ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించి కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల ఉద్యోగుల సంక్షేమం కొరకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ నాలుగవ శనివారం ఉద్యోగులకు కంటి వైద్య పరీక్షలు, బిపి మధు మేహం వైద్య పరీక్షలు జిల్లా వైద్య విధాన పరిషత్ వైద్యాధికారుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఉద్యోగులకు నిర్వహించారు అంధత్వాన్ని నివారించడానికి కొన్ని చికిత్సలు, కార్యక్రమాలు, అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియో గం చేసుకుంటూ దృష్టిలో లోపాలను నివారించు కోవాల న్నారు. అంధత్వాన్ని నివారించడానికి కొత్త చికిత్సలు, ఆశావహమైన చికిత్సలు అందుబాటు లోనికి వచ్చాయన్నారు. అంధత్వం దృష్టి లోపం నివారణకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ క్రమం తప్పకుండా పాటిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు అన్ని ఇంద్రియాలలో కళ్ళు ప్రధానమైనవన్నారు.కళ్ళు మనకు ప్రపంచాన్ని చూడడానికి, అర్థం చేసుకోవడానికి సహాయ పడతాయని. మనకు జ్ఞానాన్ని, అనుభ వాన్ని అందిస్తాయ న్నారు. కళ్ళను జాగ్రత్తగా చూసు కోవడం చాలా ముఖ్యమ న్నారు వాటిని ఆరోగ్యంగా ఉంచడానికి మనం ఆరోగ్య కరమైన ఆహారం తీసుకో వాలని, తగినంత నిద్ర పోవాలని క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకో వాలన్నారు. వయో భారం మధుమేహం విటమిన్ లోపాలతో కంటి సమస్యలు ఎక్కువగా వస్తాయని అటువంటి ఉద్యోగులు ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆశ్రయించి సద్వినియోగం చేసుకొని సంపూర్ణమైన వైద్య సేవలు పొందాలని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో అంధత్వ నివారణ ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్, ఎ హేమలత జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి, పరిపాల నాధికారి కాశీ విశ్వేశ్వరరావు, సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఉప తాసిల్దార్లు బి చిన్నబాబు వంశీ,శివరాజ్, సిబ్బంది భరత్, రవితేజ తది తరులు పాల్గొన్నారు.



## కోటప్పకొండ తిరునాళ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా"చదలవాడ



**నరసరావుపేట, విశ్వంవాయిస్ న్యూస్:** నరసరావుపేట మండలం కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ల సందర్భంగా జరుగుతున్న పనులను నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు వేగవంతంగా పనులు పూర్తిచేయాలనీ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు గత ప్రభుత్వం లో కోటప్పకొండకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడం వల్లే పనులు ఆలస్యం అవుతున్నట్లు తిరునాళ్ల సందర్భంగా ప్రతి రోజు కూటమి నేతలు కార్యకర్తలు తిరునాళ్ల ఏర్పాట్లు చేయడం కోసం ఎంతో కష్టపడుతున్నారు వారి అందరి కృషితో పనులు సాగుతున్నట్లు తెలియజేసారు

## గిరి మహిళలకు హెచ్ అర్ సి అధ్యక్షురాలు చీరలు పంపిణీ



**డుంబ్రిగూడ, విశ్వంవాయిస్ న్యూస్:**మండలంలోని పోతంగి పంచాయితీ లివిటీ పుట్ గ్రామ గిరి మహిళలకు శనివారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కమ్మిడి కృష్ణకుమారి చీరలను పంపిణీ చేసి ఉదారత భావాన్ని చాటుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరి గ్రామలలో అనేకమంది పేద కుటుంబాలు ఎటువంటి ఆదాయం లేక కుటుంబ పోషణ కష్టతరంగా మారి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో ఉన్న యువతీ యువకులు వారి వారి యొక్క ఆదాయాన్ని బట్టి పేదవారికి ఎంతో కొంత ఆర్థిక సహాయం అందిస్తే సమాజం మరింత మెరుగుపడుతుందని ఆమె అభిప్రాయ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూమి సమస్యలపై విజయవాడ లో
# ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**- ఏ ఐ కె ఎమ్ ఎస్ భారత అధ్యక్షురాలు పి.టన్యా**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక మహోభవన్‌లో ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర సదస్సు గొడపత్రిక ను ఆవిష్కరించారు. దీనిలో పి.తాన్య మాట్లాడుతూ "ఈ భూమి ఎవరి సొత్తు కాదు ఒక తరం నుండి మీరొక తరానికి బదిలీ మాత్రమే కావాలి", కార్ల్ మార్క్స్ అలాగే.... "కుల, మత, జాతి, లింగ వివక్షలుండకూడదని" భారత రాజ్యాంగం పేర్కొనని ఔనా! మరి నేడు 1950లో రాజ్యాంగం అమలులోనికి తెచ్చి 'గణతంత్ర రిపబ్లిక్ గా భారతదేశాన్ని ప్రకటించి 76 సంవత్సరాలు నిండిన వేళ ఈ దేశ పరిస్థితి ఏమిటి? "జాతీయ శాంపిల్ సర్వే తెలిపిన అరకొర వివరాల ప్రకారం కూడా దేశ జనాభాలోని 3.2% గ్రామీణ కుటుంబాలు 42.8% భూమి కలిగి ఉన్నాయి. 9.5% ఉన్నత కుటుంబాలు 56.6% భూమిని ఆదీనంలో ఉంచుకున్నాయి. మిగిలిన కుటుంబాల చేతిలో (90.3% గ్రామీణ కుటుంబాల) కేవలం 43.4% భూమి మాత్రమే ఉన్నది. వీరిలో కూడా 41.6% గ్రామీణ కుటుంబాల చేతిలో పెరటి చెక్కలు (300 నుండి 500 గజాల పెదటి ప్లాట్లు) మాత్రమే ఉన్నాయి. 10% కుటుంబాలకు పెరటి చెక్కలు కూడా లేవు" ఎందుకని? భారత రాజ్యాంగాన్ని యధాతదంగా గుర్తించవలసిందేమంటే- 1960లో రాజ్యాంగ రూప కర్తలు అందులో 1935 వాడు బ్రిటీష్ వలస వారులు రాసిన రాజ్యాంగంలోని 28 క్లాజులను యధాతదంగా గాని, స్వల్ప మార్పులతో గాని చేర్చారు. కనుక రాజ్యాంగంలో అత్యధిక మెజారిటీ పేద ప్రజలకు ఉపయోగపడే హక్కులేమైనా ఉంటే వాటి అమలుకై పోరాడాలి. అధ్యక్షత కా.టి. ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు ప్రారంభోపన్యాసం: డా.కొల్లా రాజ్మెహన్, నల్లమడ రైతు సంఘం వక్తలు: కా.పి. టాన్యా, ఏ ఐ కె ఎమ్ ఎస్ జాతీయ అధ్యక్షులు కా బి. భాస్కర్,ఏ ఐ కె ఎమ్ ఎస్తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వద్దే శోభనాదీశ్వరరావు, ఏ పి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ కాం యు. గనిరాజు, ఏ పి రాష్ట్ర ఏ ఐ కె ఎమ్ ఎస్ ప్రధానకార్యదర్శి దళితులకు భూమిపై యాజమాన్య హక్కు తీరు గ్రామీణ జనాభాలో దళితులు 20.9% ఉన్నారు. గ్రామీణ భూమిలో 9.04% మాత్రమే కలిగి ఉన్నారు. గ్రామీణ ప్రాంతంలోని 67% దళిత కుటుంబాలకు ఎలాంటి భూమి లేదు: 21% దళితులకు ఒక ఎకరం లోపు ఉన్నది. 37% మంది దారిద్ర్య రేఖకు దిగువున ఉన్నారు. గ్రామీణ పేదలలో దళితులు 28% మంది ఉన్నారు.

సమాజ అభివృద్ధి నిచ్చెనపై అట్టడుగున ఉన్న ఆదివాసీలు

భూసంస్కరణలు వైఫల్యం


వలస పాలన చివరి కాలంలో అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో దేశంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటం, తెబాగా పున్నపా చాయిలర్, వర్లీ వంటి భూమి పోరాటాల కారణంగా 1949లో తొలి విడత భూ సంస్కరణలు ప్రకటించారు. భూ పరిమితి చట్టం ద్వారా మలివిడత భూ సంస్కరణలు ప్రకటించారు. కాని పేదవాడి నేతికి భూమి కాలేదు. భూపరిమితి ఎక్కువగా నిర్ణయించారు. భూస్వాములకు, జమీందారులకు భూమి విషయంలో మినహాయింపు లిచ్చారు. రకరకాల పద్ధతుల్లో భూమి భూస్వాముల కుటుంబాల ఆధీనంలోనే ఉన్నది. దేశ ప్రధానిగా ఉండిన పి.వి. నరసింహారావు గారు భూ సంస్కరణలు విఫలమయ్యాయని స్వయంగా అంగీకరించారు. 1951 వినోభాబానే భూదానోద్యమ సందర్భంగా ప్రకటించిన 40 లక్షల ఎకరాలు ఇవి నాసిరకంబీ దాతలు లు వందనతో ఒకవైపు భూమి దానం ఇస్తున్నట్లు ప్రకటించి ఇతరులకు అమ్మేసారు. ఈ భూముల పంపిణీలో భూదాన కమిటీ వైఫల్యం చెందినది. అయితే జీహార్ ప్రభుత్వం 1997లో ఆ చట్టాన్ని రద్దు చేసింది. ప్రకటనలు ఏమి చేసినా, వాస్తవంలో భూ సంస్కరణల ద్వారా పేదలకు వంచిన భూమి మొత్తం దేశంలోని భూమిలో 1% గాను, బంజరు భూములు 2% మాత్రమే ఉన్నది. ఒకప్పుడు ప్రపంచీకరణకు ముందు తమ రాజకీయ అధికారాన్ని దృష్టిలో ఉంచుకుని నామమాత్రంగానైనా పాలకులు భూసంస్కరణల గురించిమాట్లాడేవారు కాని నేడు నిస్సిగ్గుగా భూ సంస్కరణల ఎజెండాను బట్టదాఖలు చేసారు. ఎంత సేపు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు అంటూ వాబు నుండి మోడీ వరకు ఊదర గొడుతున్నారు. అదేమంటే దేశంలో భూమి పంపిణీకి సాగుభూములు లేవంటూ బొంకుతున్నారు. సాగుభూమి విస్తరణ సాధ్యం కాదంటున్నారు. ఉత్పత్తి స్తోమత పెంపు అవసరం అంటున్నారు. కాని దేశంలో పేదరికం, దారిద్ర్యం, అకలి చావులు అరికట్టాలంటే సాగు భూములను పెంచి భూమి హీనులకు భూమి పంపిణీ చేయాలి. దేశంలో రెండు కోట్ల అరవై లక్షల హెక్టార్ల సాగు భూమి ఉంది. సాగుకు అనుకూలమైన బంజరు భూమి మరో కోటి ముప్పై లక్షల హెక్టార్లు ఉంది. వీటిని కొన్ని పశువుల మేతకు ఉపయోగిస్తున్నారు. పాలకులకు దారిద్ర్య నిర్మూలన సంకల్పం లేకపోవటమే ప్రధాన కారణం తప్ప భూపంపిణీకి అవకాశం లేదనటం సరైనది కాదు. అర్ధ భూస్వామ్య విధానపు లక్షణాలలో ఒకటి వేటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కూడా డబ్బు, ధాన్యం రూపంలో కూడా చెల్లించబడుతున్నది. వరంగల్ జిల్లా భానాపూర్, కౌశాపురం ఇతర తెలంగాణ జిల్లాల్లో నేటికీ పలు గ్రామాల్లో పాలేర్ల వ్యవస్థ కొనసాగుతున్నది. ముందు డబ్బు అప్పు ఇచ్చి కట్టు బానిసలుగా చాకిరీ చేయించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్లో బాకీల కింద తక్కువ కూలీకి పనివేయాలని, తక్కువ ధరకు ధాన్యం ఇవ్వాలని వర్తకుల షరతులు కూడా ఉన్నాయి. పెట్టుబడిదారి వ్యవసాయంలో సాయంలో వలే కాకుండా ఇండియాలో భూమితో ఏమాత్రం సంబంధంలేని వ్యవసాయ కూలీల సంఖ్య తక్కువగా ఉంది. సన్నకారు క్షేత్రాల సంఖ్య 80% పైగా ఉంది. చిన్న కౌలుదారులు (ఎకరంలోపు భూమి కౌలు తీసుకునేవారు, అసైన్డ్ భూములు గలవారు, పెరటి ప్లాట్లు గలవారు రైతులు కాదు వ్యవసాయ కూలీలు కాదు వాడు రైతులు కాని రైతులు" ఇండియాలో పాలి సేద్యం దాదాపు 40% ఉంది. పాలిసేద్యంతో పాటు రికార్డులో నమోదుకాని మూజువాణి కౌలు, స్వయంగా భూస్వామి కౌలు రైతుకు అప్పులిచ్చి దోచుకోవటం అనేది అర్ధభూస్వామ్యం విధానాలు, కౌలు సేద్యం లక్షణాలు

**అభివృద్ధి పేరుతో పాలకుల విధ్వంసకర విధానాలు తరిగిపోతున్న సాగుభూములు**

పారిశ్రామిక అభివృద్ధి, తీరప్రాంత అభివృద్ధి పేరుతో, ప్రత్యేక ఆర్థిక మండలులు పేరుతో చిన్న, సన్నకారు రైతులు, పేద రైతుల భూములను, కడకు అసైన్డ్ 3 పంటలు పండే మాగాణి భూములు, చీల భూషులు, జరీబు భూములు వంటి వాటిని సెజ్ పేరిట దేశ విదేశీ కంపెనీలకు అప్పగిస్తున్నారు. సరిహద్దు ప్రాంతాలైన సముద్ర తీర ప్రాంతాలను విదేశీ శక్తులకు వారసత్వ హక్కులతో సహా హా అప్పగిస్తున్నారు. దేశంలోనే విదేశీ వలసలు ఏర్పాటు చేస్తున్నారు. తమ భూముల కోసం పోరాడిన ఆదివాసీలు, మైనార్టీలు, పేదలసందరిని కాల్పులు ఇరివి పొట్టన పెట్టుకుంటున్నారు. ఒరిస్సాలోని కళింగనగర్, పశ్చిమ బెంగాల్లోని సింగూరు, నందిగ్రామ్లలో దూన్ల కొలది అదివాసీలు, పేదలు, మైనార్టీలను కాల్చి చంపిన కుహానా లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి కనీసం ఆత్మ విమర్శ కూడా లేదు. ఆంధ్రప్రదేశ్లో సోంపేట, కాకరాపల్లి, గంగవరం, తెలంగాణలో పోలేపల్లి ప్రాంతాల్లో కూడా పేదల భూములనే కాక ప్రాణాలను కూడా బలితీసుకున్నారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించడానికే 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొస్తే లక్షలాది మంది రైతాంగం 13 నెలలు పాటు ఉద్యమించి వాటిని వెనక్కి తీసుక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. స్వామివారన్ కమీషన్ సిఫార్సులు కనీస మద్దతు ధర చట్టం (%మీ్రా%) వంటి హామీల అమలు కోసం మలిదశ పోరాటం కొనసాగుతున్నది. 2025-26 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 2.51% మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నది. రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు తీరని అన్యాయం చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను నామమాత్రంగా కేటాయించింది. రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దాసోహం అవుతున్నది. వారి పాద సేవలో మునిగి సుమారు లక్షల ఎకరాల భూములను రిలయన్స్ కంపెనీకి కట్టబెట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నది. అన్నదాత సుఖీభవ పథకం క్రింద రైతులకిచ్చే రూ.20,000/-లు ఖరీఫ్ సీజన్ ముగిసినా, రబీ సీజన్లో పంటలు వేయటం పూర్తి అయినా నేటికి విడుదల చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి. తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీనం చేసుకున్నారు. వాటికై పోరాటంలో నాలుగు వేల మంది బలైయ్యారు. తెబాగా, పున్నపావాయిలర్, వర్లీ, కయ్యూరు, నక్సల్ బ్రి, శ్రీకాకుళం, గోదావరిలోయ, దండకారణ్య పోరాటాలు కారణంగా ప్రజలు భూమి సాధించుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విప్లవకారుల నాయకత్వంలో సుమారు 10 లక్షల ఎకరాల భూములు, అన్యాక్రాంత భూములు, బంజరు, సీలింగ్, దేవస్థానం, భూదాన భూములను సాధించుకున్నారు. అడవిపై, అటవీ సంపదపై, వనరులపై హక్కుల కోసం, అటవీ వనరులను కాపాడుకోవటం కోసం అడవి బిడ్డలు 5 దశాబ్దాలకు పైగా పోరాడుతున్నారు. ఆ క్రమంలో గోదావరి లోయ ప్రతిఘటనా పోరాటాలలో భూమి పోరాటాలకు నాయకత్వం వహిస్తూ అనేకమంది అసువులుబాసారు. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాటాన్ని తీవ్రతరం చేయాలి. ఈ దేశ ప్రజలు ఆకలి, పేదరికం, దారిద్ర్యం, నిరుద్యోగం, ఆత్మహత్యలు, శ్రమకు తగిన ఫలితం లేకపోవటం వంటివాటి నుండి విముక్తి చెంది నగౌరవమైన జీవితం, సమానత్వం సాధించాలంటే వ్యవసాయాన్ని ఐదా భూస్వాముల, ఐదా భూర్జువాల (కార్పోరేట్లు), బహుళ జాతి కంపెనీల, సామ్రాజ్యవాద దోపిడి సంకెళ్ళ నుండి విముక్తి చేయాలి. దీర్ఘకాల ప్రజా యుద్ధ సంధా ద్వారా దున్నేవానికి భూమి నినాదంతో అర్ధ భూస్వామ్య వ్యవస్థ, అర్ధ వలస వ్యవస్థకు వ్యతిరేకంగా నూతన ప్రజాతంత్ర ఉద్యమ నిర్మాణాన్ని ముమ్మరం చేయాలి. ఈ దేశంలో, రాష్ట్రంలో 1. తీవ్రంగా ఉన్న భూమి హీనత, భూసమస్యలను చర్చించేందుకు 2025, ఫిబ్రవరి 28వ తేదీన %ూ×ఖమీూ% రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో విజయవాడలో, యం.బి.వి.కె. భవనంలో రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించటం జరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు కూలీలు, మహిళలు వచ్చి .ఈ సదస్సు జయప్రదానికి అన్ని వర్గాల జయప్రదం చేయాలనీ కొరారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి కిరణ్ కుమార్ ,ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరావు పి డి ఎస్ యు మణికంఠ , రమణ , అప్పారావు ఇతరులు పోల్గొన్నారు.

### పౌష్టికాహార లోపం పిల్లలకు కూనవరం ఎన్. ఆర్. సీ కేంద్రంలో
## ప్రత్యేక వైద్య సేవలు

**సూపరింటెండెంట్ :డా. కె. మహేష్ బాబు**



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతరామరాజు జిల్లా, కూనవరం మండలం లో గల కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఉన్న ఎన్. ఆర్. సీ కేంద్రంలో పౌష్టికాహార లోపం, బరువు తక్కువతో ఉన్న పిల్లలు, రక్త హీనతో బాధపడే పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలతో పాటు ప్రతీ రోజు మంచి పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని సూపరింటెండెంట్ :కె. మహేష్ బాబు తెలిపారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ కూనవరం, వరరామ చంద్రపురం, ఎటపాక మండలాల పరిధిలో ఉన్న గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాలు స్థానికంగా ఇలాంటి లోపంతో ఉన్న వారిని గుర్తించి కోతులగుట్ట ఎన్. ఆర్. సీ కేంద్రానికి పంపించాలని కోరారు. ఇలాంటి లోపాలతో ఉన్న పిల్లలకు ప్రతీ రోజు వైద్య సేవలు అందించడం జరుతుందని తెలిపారు. అలాగే రోజుకు వారి తల్లిదండ్రులకు భోజన వసతి తో పాటు ప్రతీ రోజు వంద రూపాయలు ఇన్సెంటివ్ కూడా అందజేయడం జరుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు ఈ సేవలు పొందాలని సూపరింటెండెంట్ డా. మహేష్ బాబు సూచించారు.

### స్టూవర్టుపురం నుంచి మొదలై..
## యూనివర్సిటీ వీసీగా ఎదిగారు



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** సినిమాల్లో ఆ ఊరి పేరు మీద జోకులు వేసేవారు. సామాజిక వేత్త లవణం, హేమలత తదితర ప్రముఖుల కృషి కారణంగా అక్క డుండే చాలామంది మారి పోయి, చదువుకొని ఉద్యోగాలు పొంది, ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అలాంటి ఊరి నుంచే వచ్చిన ఓ గిరిజన మహిళ తొలిసారి ఓ యూనివర్సిటీకి వీసీగా మారారు. ఆమే సాతుపాటి ప్రసన్నశ్రీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమెను రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమించారు. రాష్ట్రంలో వీసీగా నియమితురాలైన తొలి ఎరుకలి సామాజికవర్గ మహిళ ఆమే కావడం విశేషం.. స్టూవర్టుపురానికి చెందిన ఆమె తండ్రి ప్రసాదరావు రైల్వేలో వైద్యాధికారి,తల్లి వసుంధరాదేవి. సర్దార్ పటేల్ మహావిద్యాలయ లో పీహెచ్‌డీ చేసిన ఆమె తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం మొదలు పెట్టారు. విశాఖ ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా రెండు దశాబ్దాలకు పైగా పని చేశారు.'రిజర్వేషన్ అభ్యర్థులకు ఏం ప్రతిభ ఉంటుంది?' అనే చెత్త విమర్శలకు దీటుగా సమాధానమిస్తూ గిరిజనుల జీవన స్థితిగతులు, భాషలపై చేసిన పరిశోధనలు చేసి 2021లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. 19 గిరిజన భాషలకు అక్షరాలు రాసి అమెరికాలో ప్రతి ష్ఠాత్మక ఎన్‌డేంజరెడ్ పురస్కారాన్ని అందుకున్నారు. 125 పరిశోధన వ్యాసాలు రాశారు. ఇప్పటికి 40కి పైగా పురస్కారాలు అందుకున్నారు.

## సెల్లార్ లను పార్కింగ్ కోసమే వినియోగించాల్సిందే



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని హాస్పిటల్స్, కమర్షియల్ భవనాలు సెల్లార్ లను పార్కింగ్ కోసమే వినియోగించాలని, ఇతర అవసరాలను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో సెల్లార్ల వినియోగం, ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు, ట్రాఫిక్ అధికారులు, ఐఎంఎ ప్రతినిధులతో సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండు ప్రాంతాలైన హాస్పిటల్స్ రోడ్డు మరియు కమర్షియల్ భవనాలలో పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్లను వేరే అవసరాలకు వాడుతూ, వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయుట వలన రోడ్లపై ట్రాఫిక్ నకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే నగర పాలక సంస్థ అధికారులు ట్రాఫిక్ పోలీసులతో కో ఆర్డినేట్ చేసుకొని సెల్లార్లను ఖాళీ చేయించి, సదరు ప్రాంతాలను పార్కింగ్ కొరకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన సిబ్బందిని మరియు వాహానాలను సమకూర్చుకోవాలన్నారు. అంతేకాక చుట్టుగుంట ప్రధాన రహదారి నుండి పేరేచర్ల వరకు రోడ్డు ఇరువైపులా ఆక్రమణలకు గురై ఉన్నదని, ఆ రోడ్డు తో పాటు ప్రధాన రహదారుల మార్జిన్లు ఆక్రనలకు గురైన వాటిని గుర్తించి వెంటనే సదరు ఆక్రమణలను తొలగించి మరల ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బస్సులను రోడ్లపై పార్కింగ్ చేయకుండా ఆర్.టి.సి ఆర్.యం లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించుటకు సిటీ ప్లానర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయాలని, సదరు కమిటీలో పోలీస్ డిపార్టుమెంటు, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్, రేట్ పెయర్స్ అసోసియేషన్,మెడికల్ షాప్స్ ఓనర్స్, ఐఎంఎ, బిల్డింగ్ అసోసి యేషన్ తో ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వారి సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహ్మాన్, తూర్పు ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్, ఐఎంఎ ప్రతినిధులు డాక్టర్ సుబ్బారాయుడు, డాక్టర్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మరో 2 లక్షల మందికి పెన్షన్ కట్..

## ప్రభుత్వ సర్వేతో అనర్హులకు షాక్!



**పిడుగురాళ్ల, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వం పెన్షన్లపై గట్టిగానే ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా దివ్యాంగుల పెన్షన్ విషయంలో లోతైన వెరిఫికేషన్ చేస్తోంది. ఇప్పటికే 2 లక్షల మంది అనర్హుల పేర్లను తొలగించగా.. మరో 2 లక్షల పేర్లను తొలగించేందుకు సిద్ధమవుతోందని సమాచారం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తున్నారు పథకాల్లో ఒకటి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం. దీని ద్వారా ప్రతినెల దాదాపు చాలా రకాల కేటగిరీల వారు పెన్షన్ పొందుతున్నారు. వీరిలో ముసలివారు, దివ్యాంగులు, వికలాంగులు, మత్స్యకారులు ఇలా చాలామంది ఉన్నారు. అయితే.. గత సెప్టెంబర్ నుంచి ప్రభుత్వం అనర్హులను పెన్షన్ జాబితా నుండి తొలగిస్తోంది. ఇప్పటికే రెండు లక్షల మంది అనర్హుల పేర్లను తొలగిచగా.. మరో రెండు లక్షల పేర్లను తొలగించేందుకు సిద్ధమవుతుందని సమాచారం. దివ్యాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని ఏపీ రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ, సెర్ఫ్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయన ప్రకారం.. ఏపీలో దాదాపు 8 లక్షల మంది దివ్యాంగులు పెన్షన్ తీసుకుంటున్నారు. వీరిలో కొద్దిపాటి వైకల్యం ఉన్నవారు నెలకు రూ.6,000 చొప్పున తీసుకుంటుంటే.. పూర్తి వైకల్యంగా ఉండి, ఉద్యోగం, పనిచేయలేని స్థితిలో ఉన్నవారు నెలకు రూ.15,000 చొప్పున తీసుకుంటున్నారు. అయితే వీరిలో అర్హులు ఎంతమంది ఉన్నారు అనేది ప్రభుత్వం వెరిఫికేషన్ చేస్తుంది. డిసెంబర్ నుంచి ఈ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకూ 1.20 లక్షల మంది దివ్యాంగుల పింఛన్ల వెరిఫికేషన్ పూర్తయినట్లు మంత్రి చెప్పారు. ఇంకా..6 లక్షల 80 వేలమంది వెరిఫికేషన్ జరగాల్సి ఉంది. దీన్ని మార్చి 15 లోగా పూర్తి చేసేలా ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. అయితే.. ఇక్కడ ఒక కీలక విషయం ఉంది. జనవరి నుంచి ప్రతి నెలా ప్రభుత్వం దాదాపు లక్ష మంది లబ్ధిదారుల పేర్లను అర్హుల జాబితా నుంచి తొలగిస్తోంది. ఇందులో అనర్హులైన దివ్యాంగులతో పాటూ.. ఇతర అనర్హులైన పింఛన్దార్ల ను కూడా తొలగిస్తున్నారు అనుకోవచ్చు. జనవరి, ఫిబ్రవరి కలిపి దాదాపు రెండు లక్షల మంది అనర్హుల పేర్లను తొలగించారు. దాంతో.. గత వైసీపీ హయాంలో 64 లక్షల మంది గా ఉండే లబ్ధిదారుల సంఖ్య ఇప్పుడు 62 లక్షలకు తగ్గిపోయింది. ఫిబ్రవరిలో లబ్ధిదారుల సంఖ్యను ప్రభుత్వం 63,59,907గా చూపించినా ఇచ్చింది మాత్రం 62,43,844 మందికే. అంటే.. ఫిబ్రవరిలో 1,16,063 పెన్షన్ ఇవ్వలేదు అన్నది స్పష్టం. అందుకు కారణాలు ఏవైనా కావచ్చు. కానీ ప్రభుత్వం మాత్రం అనర్హులకు పెన్షన్ ఇవ్వట్లేదు అనే అందుకు ఇదే నిదర్శనం. డిసెంబర్ నుంచి లెక్కల్లోకి తీసుకుంటే.. ఇప్పటికే 2 లక్షల మంది పేర్లు తొలగించారు కాబట్టి. మార్చి 31 లోగా.. మరో రెండు లక్షల మందికి పైగా పేర్లను తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసారి మార్చి 1 శనివారం వస్తోంది. అందువల్ల 1వ తేదీనే పెన్షన్ల పంపిణీ జరుగుతుంది. అదేరోజు మధ్యాహ్నానికే మొత్తం కార్యక్రమం పూర్తయ్యేలా ప్రభుత్వం ప్లాన్ చేసే అవకాశాలు ఉంటాయి. మరి ఈసారి జాబితాలో ఎంతమంది పేర్లను తొలగిస్తారో, ఎంతమందికి పెన్షన్ కట్ అవుతుందో చూడాలి. మొత్తంగా అనరులకు మాత్రం పెన్షన్ ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని ప్రభుత్వం బలంగా డిసైడ్ అవటం వల్లే.. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ ఇంత కచ్చితత్వంతో జరుగుతోంది అనుకోవచ్చు.



## రాజమండ్రి వాసులు ధన్యులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** :స్వాతంత్ర సమరోద్యమంలో నాటి సమర యోధుల స్ఫూర్తిని స్మరణ చేసే విధంగా రాజమండ్రిలో స్వతంత్ర సమరయోధుల ఉద్యాన వనాన్ని ఏర్పాటు చేసుకోవడం ఇక్కడ వారి దేశభక్తిని తెలుపుతోందని ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త కల్వకొలను శ్రీరామచంద్రమూర్తి అన్నారు. తెలంగాణకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ సనాతన ధర్మ వారిధి వ్యవస్థాపకులైన శ్రీరామచంద్రమూర్తి తన బృందంతో శనివారం స్థానిక స్వాతంత్ర్య సమరయోధుల పార్కుని సందర్శించారు. సమరయోధుల పార్క్ నిర్వాహకులు మాదిరా శ్రీనివాస్, దేశరెడ్డి బలరామ నాయుడు వారికి స్వాగతం పలికారు. పార్కు ప్రత్యేకతను వివరించారు. ఈఆంధ్ర కేసరి యువజన సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పార్క్ విశేషాలను తెలుసుకొని అక్కడ సమరయోధుల విగ్రహాలకు పూలమాలలో వేశారు. సనాతన ధర్మ వారిధి నిర్వాహకులు మిర్తిపాటి వెంకటరామయ్య, సి .రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ ఏ. పవన్ కుమార్, ఐటి ప్రము ఖులు టి శివరామకృష్ణ కే రామకృష్ణ శర్మ, ఆర్ వి. సుబ్రహ్మణ్యం సమితి సభ్యులు దూర్వాసుల సత్యనారాయణ, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించిన జక్కంపూడి





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గలో ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతున్నవారిని, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పరా మర్శించారు. సీతానగరం మండలం ముల్లకలంకలో ఎంపీటీసీ అత్త పోలిన వెంకటరత్నం ఇటీవల మృతిచెందగా జక్కంపూడి రాజా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కోరు కొండ మండలం గరగలంపాలెంలో గురుకు నరసమ్మ,పెంటకోటి రామారావు, చప్పగడ్డి ఈశ్వరరావు, యార్లగడ్డ గన్నియ్య, కొండ్రపు వెంకటలక్ష్మి,కోలా సూరమ్మలు ఇటీవల కాలంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రాజా పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు.రాఘవపురం అప్పలరాజు ఇటీవల జరిగిన బైక్ యాక్సిడెంట్ లో తలకు గాయం కాగా రాజా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### మానవ శరీరానికి హాని కలిగించే

## జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండండి



- డిసిపిసి సభ్యుడు గొట్టిముక్కల

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మానవ శరీరానికి హాని కలిగించే జంక్ ఫుడ్స్ కు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని జిల్లా వినియో గదారుల రక్షణ మండలి సభ్యులు గొట్టుముక్కల అనంతరావు పిలుపునిచ్చారు. శనివారం రాజమ హేంద్రవరం గణేష్ చౌక్ లోని రైతు బజార్లో కన్స్యూమర్స్ వాయిస్ ఆధ్వర్యంలో విని యోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాలకోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు గొట్టిముక్కల అనంతరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల చట్టం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.

మోసపోయిన వారు వినియో గదారుల సంఘాలను, కన్స్యూమర్ కమిషన్ లను ఆశ్రయించాలన్నారు. ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొన్న ప్రతివస్తువుకు రసీదు తీసు కోవాలన్నారు. అనంతరం రైతు బజార్ లోని దుకాణాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఉద్యోగి విజయ్, రైతులు శ్రీను, ప్రసాద్, వినియోగదారులు పాల్గొన్నారు.

## న్యాయం చేయకుంటే ఆత్మహత్యే శరణ్యం..

## ఎస్టీ యువతి ఆవేదన

**- న్యాయం చేయకపోగా... కౌంటర్ కేసుతో వేధింపులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తనను పెళ్ళిపేరుతో మోసం చేయడమే కాకుండా తనపై దాడిచేసి, హత్యాయత్నంకు పాల్పడ్డారని పోలీసులను ఆశ్రయిస్తే తనకు న్యాయం చేయకపోగా ప్రత్యర్థుల నుండి లంచం తీసుకుని తనపైనే కౌంటర్ కేసు పెట్టి వేధిస్తున్నారని నెరుగొండల లక్ష్మీకాంతం అనే ఎస్టీ యువతి ఆందోళన వ్యక్తం చేసింది.స్థానిక ప్రెస్క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీకాంతం మాట్లాడుతూ తనకు జరిగిన అన్యాయంపై రాజానగరం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, తనపై నలుగురు దాడి చేస్తే పోలీసులు కేసు నమోదు చేసి ఒక్కరిని మాత్రమే అరెస్టు చేయడం జరిగిందన్నారు. గతం లోనే తన కేసును నీరు గార్చేందుకు ప్రయ త్నించిన పోలీసులు ఇప్పుడు నిందితులు కొముకాస్తూ తనపైనే కౌంటర్ కేసు దాఖలు చేసి వేధింపులకు గురిచేస్తు న్నారని ఆరోపించారు. జాన దివ్యశేఖర్ అనే వ్యక్తి తనను పెళ్లి చేసుకుని తనను అన్ని విధాలుగా మోసం చేసాడని, తాను అప్పు చేసి ఎలక్ట్రికల్ దుకాణం ఏర్పాటు చేసుకుంటే దానిలోని సామగ్రిని మొత్తం అన్యాయంగా దోచుకుని పోయారని ఆరోపించారు. రాజానగరం పోలీసులు నిందితుడికే కొమ్ము కాస్తున్నారని ఒక ఎస్టీ యువ తినైన నా పట్ల చాలా అసభ్యకరంగా, అవమా నకరంగా మాట్లా డుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజానగరం ఎస్.ఐ నేను చెప్పిన చోటల్లా సంతకం పెట్టి కేసు విత్ డ్రా చేసుకోకపోతే నీపైనే కేసులు పెట్టి లోపల వేస్తానని బెదిరిస్తున్నారని ఆరోపించింది. దీనిపై నువ్వు ఎవరికి ఫిర్యాదు చేసినా మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరంటూ వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొంది. సిఎంఓ కార్యాలయంతో పాటు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, హోమ్ మంత్రి, డిజిపిలకు ఫిర్యాదు చేస్తానని చెబితే వాళ్లెవరూ తమని ఏమీ చేయలేరంటూ తనపై ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారని తెలిపింది. ఎస్టీ కమీషన్ విచారణ చేసి వెళ్లినప్పటికీ ఏం జరిగిందన్నది ఇంతవరకు తెలియలేదన్నారు. పోలీసులు తమ మాట వినకుంటా ఇంట్లో గంజా యిపెట్టించి కేసు పెడతామని, వ్యభిచారం కేసు పెడతామని బెధిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. సిఐ, ఎస్సైలను సస్పెండ్ చేసి తనకు ఇప్పటికైనా న్యాయం చేయకపోతే తనకు ఆత్మహత్యే శరణ్య మన్నారు. తన ప్రాణానికి దివ్య శేఖర్ నుండే కాకుండా సిఐ, ఎస్సైల నుండి ప్రమాదం పొంచి ఉందన్నారు.

## విశ్వమానవ మనుగడకై విశ్వశాంతి దినోత్సవ ర్యాలీ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య బిజినెస్ స్కూల్ ఎన్.ఎస్.ఎస్ విద్యా ర్థులు స్థిరవారం విశ్వశాంతి దినోత్సవం సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ర్యాలీని ప్రపంచ శాంతికై విశ్వమానవ మనుగడకై అనే నినాదంతో ప్రారంభించారు. ప్రపంచ శాంతి నెలకొల్పాలని దానికి అన్ని దేశాల అధ్యక్షులు ప్రధాన మంత్రులు మరియు మంత్రులు ప్రయత్నించాలని తద్వారా ప్రపంచ శాంతి నెల కొంటుందని అన్ని దేశాలలోనూ శాంతిభావం పెర గాలని అన్నారు. విద్యార్థులు ఆదిత్య బిజినెస్ స్కూల్ నుంచి ఆర్టిసి బస్సు కాంప్లెక్స్, షెల్టన్ హోటల్ మీదుగా ఈ ర్యాలీని నిర్వహించి వరల్డ్ పీస్ సంబంధించిన స్లొగన్స్ థింక్ పీస్, లివ్ పీస్,పీస్ టుడే, పీస్ టు స్టే, పీస్ ఫర్ ఆల్, బిగ్ అండ్ స్మాల్‌బీ మరియు హ్యాండ్ ఇన్ హ్యాండ్, పీస్ విల్ స్టాండ్ అని నినదిస్తూ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డి రామకృష్ణ, ఎన్ఎస్- ఎస్ డీన్ డాక్టర్ జి నాగేశ్వరరావు, అధ్యాపకుడు పి విజయ్ దేవన్ పాల్గొన్నారు. విద్యార్థులు ఇదే స్ఫూ ర్తితో సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారు భవిష్యత్తు భారతదేశానికి మంచి పౌరులుగా మరియు మంచి సేవలు అందించే వారిగా మారతారని ప్రిన్సిపాల్ డి. రామకృష్ణ తెలియజేశారు. డాక్టర్ జి నాగేశ్వరావు మాట్లాడుతూ ఈరోజు కొన్ని దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్నాయని అటువంటి వాతావరణం నుంచి శాంతిని నెలకొ ల్పాల్సిన బాధ్యత ప్రపంచంలోని అందరి మీద ఆధా రపడి ఉన్నదని, విశ్వశాంతి అన్ని దేశాల మనుగడకు ఆరోగ్య దాయకం, ఆర్థికదాయకం అని అన్నారు.

## మంచి పౌరులుగా బాల నేరస్థుల తీర్చిదిద్దే బాధ్యత మనందరిది

- *బాల నేరస్తులను గుర్తించి వారిలో మార్పు కోసం అడుగులు వేయాలి*
- *భవిష్యత్ తరాలకు మంచి పౌరులను అందించే దిశగా జువైల్ హోమ్ పని చేయాలి*
- *జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత*





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మంచి పౌరులుగా బాల నేరస్థుల తీర్చి దిద్దే బాధ్యత మనందరి పై ఉన్న తక్షణ కర్తవ్యం, మన బాధ్యత అని జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. శనివారం ఉదయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమ హేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా కార్యాలయం నందు లీగల్ అండ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, స్త్రీ శిశు సంక్షేమ, పోలీసు శాఖ ల వారితో స్పెషల్ జ్యువనలై పోలీసు యూనిట్స్ కి నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ సమాజంలో నేడు ఆదరణ కొరవడిన, వివక్ష గురి అవుతున్న చిన్నారులు నేర ప్రవృత్తి బారిన పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి ప్రతి చిన్నారిని గుర్తించి, వారిని సరైన మార్గంలో నడిపించాలని, ఆ దిశగా చర్యలు చేపట్టి తీర్చి దిద్దిన నాడే ఆరోగ్య వంతమనవ సమాజం ఏర్పడుతుందని ఆమె అన్నారు. చిన్నారులు ఎక్కడా కూడా నేరాలకు పాల్పడకుండా వారిని చైతన్య పరచాలని, ఆ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. ఎవరైనా చిన్నారులు నేరాలకు పాల్పడితే వారిని అబ్జర్వేషన్ హోమ్ లో పెట్టి మళ్ళీ నేరాలకు పాల్పడకుండా వారిని తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టాల న్నారు. చిన్నారులపై వచ్చే కేసులో విషయమై పోలీసు వారు తయారు చేసే డాక్యుమెంటరీ సాక్షుల విచారణ వంటి పలు అంశాలపై తగు శిక్షణ తీసు కోవలసినదిగా కోరారు. తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ఇంటి వద్ద ఉన్న చిన్నారులు చిన్న చిన్న నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నప్పుడు అట్టివారిని గుర్తించి వెంటనే వారి ప్రవర్తన మారే విధంగా కౌన్సిలింగ్ ఇప్పించవలసి ఉంటుందన్నారు. అట్టి చిన్నారులు పెరిగి పెద్దవారై సమాజానికి హాని చేసే అవకాశం ఉన్నందున వారిని చిన్నతనం లోనే కట్టడి చేయవలసినదిగా ఆమె అన్నారు. ఎవరైనా చిన్నారులు వికలాంగులు ఉంటే అట్టివారిని గుర్తించి వారికి తగు సహాయ సహకారాలు ప్రభుత్వం అందాల చర్యలు తీసుకోవలసినదిగా ఆమె అన్నారు. నేరం చేసిన వారిని జ్యువెనల్ చిన్నారులు గా గుర్తించే సమయంలో డాక్యుమెంటరీ ఎవిడెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆమె అన్నారు.నేరం చేసిన వారిని అరెస్టు చేసే విషయంలో తప్పనిసరిగా తగిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉండే విధంగా చూసుకోవాలని ఆమె అన్నారు. రాజమహేంద్రవరం అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎన్ బి ఎం మురళి మాట్లాడుతూ జ్యు వెనలై చిన్నారులను అరెస్టు చేసిన సమయంలో వారి పట్ల కేరింగ్ మరియు రక్షణ విషయంలో మరింత జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. బాలికల పాఠశాలలు మరియు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ నందు, కళాశాల నందు చిన్నారులపై జరిగే దాడులను నివారణ నిమిత్తం అట్టి ప్రదేశాలలో కెమెరాలు ఏర్పాటు చేసి డాక్యుమెంటరీస్ ఎవిడెన్స్ వచ్చేలా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాలకు పాల్పడే వారు వెనకడుగు వేస్తారని, ఒకవేళ నేరం జరిగితే డాక్యుమెంటరీ దొరు కుతుందని తద్వారా నేర స్తులను శిక్షించడం న్యాయ స్థానానికి సులభతరం అవు తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పల్ మెజిస్ట్రేట్ మూడవ ఏ.జె.ఎఫ్. సీఎం, రాజమ హేంద్ర వరం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎన్. శ్రీలక్ష్మి, కోనసీమ అడిషనల్ ఎస్పీ ఏవిఆర్ పిబి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### జన చైతన్యానికి ప్రేరణ

## సాహిత్య రచనలే

**- శ్రీపాద "అంతరంగం" పుస్తకావిష్కరణలో మంత్రి కందుల దుర్గేష్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విషయ పరిజ్ఞానంతో సాహిత్య పరంగా సాగే రచనలు ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రేరణగా నిలుస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రచయిత శ్రీపాద శ్రీనివాస్ స్వీయ అను భవాలతో రూపొందించిన " అం



తరంగం " సంకలనాన్ని శనివారం స్థానిక ప్రకాశ్ నగర్ బుక్ బ్యాంకు హాలులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ లు ఆవిష్కరించారు.మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీపాద శ్రీనివాస్ సీఎల్పీ ఉద్యోగిగా నాడు తనకు శాసన మండలిలో ఎంతో విషయ పరిజ్ఞానంతో విషయాలు అందించారని గుర్తు చేశారు. నాడు ఉండవల్లి అరుణ్ కుమార్ సాంగత్యం ద్వారా శ్రీపాద శ్రీనివాస్ అనే ఆణిముత్యం దొరికారని మంత్రి ఈసందర్భంగా గుర్తు చేశారు.రచయితగా నాల్గవ పుస్తకంగా వెలువరించిన "అంతరంగం "కవితాత్మకమైన విషయాలతో ఉందని ప్రశంసించారు.మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీపాద శ్రీనివాస్ బ్రహ్మాండంగా రచనలు చేస్తారని చెప్పారు.సభలో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్,నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ సీహెచ్ వంశీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి,మాజీ రౌతు సూర్యప్రకాశరావు, సీసీసీ చానల్ ఎండీ పంతం కొండలరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి, శ్రీపాద శ్రీనివాస్ మిత్రులు,ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి కొండలరావు, వక్కలంక నాగేంద్ర,అత్తిలి జగన్నాథం మాట్లాడారు.ప్రముఖ న్యాయవాది చింతపెంట ప్రభాకర్ పుస్తక సమీక్ష చేశారు.ఈ సందర్భంగా రచయిత శ్రీపాద శ్రీనివాస్ ను మంత్రి కందుల దుర్గేష్,మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దుశ్శాలువతో సత్కారించారు.ఈ కార్యక్రమంలో రామినీడి మురళి,షేక్ అసదుల్లా అహ్మద్,ప్రసాదుల హరినాథ్, బెజవాడ రంగా రావు, క్రొవ్విడి సర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, ఒంటరి జీవులను ఆదరించాలి

- **దాతల సహకారంతో మాత్రమే స్వర్ణాంధ్రని నడుపుతున్నాం**
- **150 మందికి దుస్తులు పంపిణీ**
- **స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు రాంబాబు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వృద్ధులు, ఒంటరి జీవులు నిరాశ్రయుల అవస రాలను తీర్చడానికి స్వర్ణాంధ్ర నిరంతరం కృషి చేస్తుందని స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు. వివిధ కారణాల రీత్యా వృద్ధులు ,ఒంటరి జీవులతోపాటు అనేకమంది మధ్య వయస్కులు రోడ్డున పడుతున్నారని వారి సంఖ్య రోజురోజుకు పెరగడం ఆందోళన కలిగిస్తున్న అంశం అన్నారు. నిరాశ్రయులు అవసరార్థుల కోసం స్వర్ణాంధ్ర ఉచిత అన్నదాన సేవలు పుష్కర్ ఘాట్ ప్రభుత్వ ఆసుపత్రి లాలాచెరువు స్వర్ణాంధ్ర ప్రాం గణంలో అందిస్తుందన్నారు. నిరాశ్రయులను ఆద రించి వారిని తిరిగి వారి కుటుంబాలకు చేర్చడంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ గత 15 ఏళ్లుగా కృషి చేస్తుందన్నారు.వృద్ధులను ఆదరించటం అందరూ బాధ్యతగా స్వీకరించాలని రాంబాబు కోరారు.ఈ సందర్భంగా నిరాశ్రయ కేంద్రంలో ఉన్న వారికి, స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో లబ్ధిదారులుగా ఉన్న వారికి దుస్తులను పంపిణీ చేశారు.స్వర్ణాంధ్ర సేవా సంస్థ చేస్తున్న సేవలకు సహకరిస్తున్న దాతలకు రాంబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనేకమంది నగర ప్రజలు, అధికార అనధికార ప్రముఖులు, దాతల సహకారంతో మాత్రమే స్వర్ణాంధ్ర సేవా సంస్థను ముందుకు తీసుకు వెళు న్నామన్నారు.అవసరార్థులకు సేవలు అందించడంలో స్వర్ణాంధ్ర ప్రత్యేక సైలని ప్రదర్శిస్తుందని అడిగిన వారికి తక్షణమే సేవలందించే సంకల్పంతో స్వర్ణాంధ్ర అంకితభావంతో సేవలందిస్తుందన్నారు. నగరంలో రోడ్డుకి ఇరువైపులా వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు ఎండ వానల నుంచి రక్షణ కొరకు గొడుగులు అందించే కార్యక్రమం నిరం తరంగా కొనసాగుతుందని కావలసినవారు లాలా చెరువు లోని స్వర్ణాంధ్ర సేవా సంస్థ కార్యాల యాన్ని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సిబ్బంది హరిప్రసాద్,కొండలరావు, ధనలక్ష్మి, దివ్య, శేఖర్, మీరా కుమారి తదితరులు పాల్గొన్నారు.

### సొసైటీ దిన దినాభివృద్ధి చెందుతూ

## సమాజంలో మరిన్ని సేవలు

- పే బ్యాక్ టు సొసైటీ నినాదం తోనే సమాజం అభివృద్ధి సాధ్యం
- ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సేవాతత్పరులకు పురస్కారాల తో సత్కారం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అంబేద్కర్ ఆశయ సాధన అయిన పే బ్యాక్ టు సొసైటీ నినాదం తోనే సమాజం అభివృద్ధి సాధ్యం అవుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క సోమేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ కుసుమ సాయి బాబు తదితరులు పేర్కొన్నారు. శనివారం రాజ మహేంద్రవరం సుబ్రహ్మణ్యం మైదానంలో గల హోలీ ట్రినిటీ చర్చిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జార్జి ఆంటోనీ వ్యవహరించారు. ఈ అసోసియేషన్ లో ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవి విరమణ చేసిన 70 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ అసోసి యేషన్ ఏర్పడి సంవత్సర కాలం ముగియడంతో ప్రథమ వార్షికోత్సవం నిర్వహిస్తు న్నామని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంబించి సమాజంలో అణగారిన వర్గాలకు పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో ముందుకు సాగు తున్నామని అన్నారు. సొసైటీలో సభ్యులే సొంత ని ధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. దీనిలో భాగంగా బడుగు బలహీన వర్గాలకు విద్యా, వైద్యంతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ సొసైటీ దిన దినాభివృద్ధి చెందుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. సొసైటీ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా సేవ తత్పరత గల 9 మందికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా పుర స్కారాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చీరలు పంపిణీ చేసి, మెమొంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కె. తిలక్ కుమార్, డి. మధు మూర్తి, ఏ. ప్రసాద్ కుమార్, ఎంఎస్ శోభారాణి, తాడేపల్లి శ్రీనివాసరావు, సానబోయిన రామారావు, కె. యశ్వంత్, బి జార్జ్ ఆంటోనీ, కే శ్యామ్, నక్క సోమశేఖర్, కుసుమ సాయిబాబు, దారా జేసు దాసు రాజు, కె.ఆర్ ఆశాలత, తదితరులు పాల్గొన్నారు.



## తడి పొడి చెత్తలను విడివిడిగా ఇవ్వండి

### -డిపిఓ శాంతామణి

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శని,ఆదివారాలు రెండు రోజులు గ్రామాల్లోని ప్రతీ ఇంటికి పారిశుధ్య సిబ్బంది వెళ్ళి తడి పొడిచెత్తలను సేకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శనివారం ఈ కార్యక్ర మంలో భాగంగా డిపిఓ శాంతామణి, డిఎల్పిఓ నాగలత పశ్చిమ గోనగూడెం గ్రామంలో ప్రజలకు పారిశుధ్యంపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా శాంతామణి మాట్లాడుతూ తడిచెత్త, పొడిచెత్తలను పారిశుధ్య సిబ్బంది వేరువేరుగా సేకరించడం,చెత్త నుండి సంపద కేంద్రాల వద్దకి తరలించి వాటిని ఉపయోగించడం సులభ తరం అవుతుందన్నారు. తద్వారా రైతులకు ఉపయోగపడే ఎరువులు తయారుచేసి, అందుబాటు ధరలో విక్రయిం చడం జరుగుతుంది. అదేవిధంగా పారిశుధ్యం మెరుగు పడి, ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలు మెరుగు పడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎం భాగ్యలక్ష్మి, పారిశుధ్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్ వాయిస్

# అమెరికా వదిలి బెజవాడకు.. రూ.200 కోట్ల వ్యాపారం సక్సెస్ స్టోరీ..




అమెరికాలో సక్సెస్ ఫుల్ జాబ్స్ వదిలేసి ఇండియాకు తిరిగి రావాలని చాలా మంది అస్సలు చేయని ఆలోచన. వాస్తవానికి చాలా మంది అసలు యూఎస్ వెళ్లి జాబ్ చేయాలి, అక్కడే స్థిరపడాలని డ్రీమ్స్ లో ఉంటుంటారు. అయితే వీటికి విరుద్ధంగా ఏపీకి చెందిన విశ్వనాథ్ కందుల, మిధుల దేవభక్తుని యూఎస్ నుంచి విజయవాడకు తిరిగి వచ్చి వ్యాపారాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. వాస్తవానికి విశ్వనాథ్ కందుల, మిధులా దేవభక్తుని తొలుత యుఎస్‌లోని ఫ్లోరిడా స్టేట్ యూనివర్శిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నప్పుడు కలుసుకున్నారు. అక్కడ తమ కోర్సులను పూర్తి చేసిన తర్వాత విశ్వనాథ్ ఇండియాకు ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఎగుమతి చేసే ఒక కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఇదే క్రమంలో మిధులా జిరాక్స్ కంపెనీలో ఉద్యోగం ప్రారంభించింది. ఈ క్రమంలో ఇండియాలో నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో లేవని గ్రహించాడు విశ్వనాథ్. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని దేశీయంగా సొంత కంపెనీని ఏర్పాటు చేసి నాణ్యమైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను విక్రయించాలనే ఆలోచనకు వచ్చాడు. అలా అమెరికాలో 8 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఈ జంట విజయవాడకు తిరిగి వచ్చింది. 2015లో తమ ఆలోచనను ఆచరణలోకి తీసు కొచ్చేందుకు సెమినోల్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కంపెనీని ప్రారంభించారు. అలా Mivi బ్రాండ్ పేరుతో నాణ్యమైన ఉత్పత్తులను అందించటం ప్రారంభించారు. ఈ కంపెనీ కేబుల్స్, ఛార్జర్‌లు, కస్టమ్ డిజైనర్ కేసులు, టెంపర్డ్ గ్లాస్, పవర్ బ్యాంక్‌లు, కార్ యాక్సిసరీస్, ఇయర్‌ఫోన్స్, హెడ్ ఫోన్‌ల వంటి ఆడియో ఉత్పత్తులను విక్రయిం చటం ప్రారంభించింది. కంపెనీ ఈ క్రమంలో 17-35 ఏళ్ల వయస్సు మధ్య వయస్సు ఉన్న కస్టమర్లను టార్గెట్ చేస్తూ ఉత్పత్తులను డిజైన్ చేయటం ప్రారంభించింది. కంపెనీకి మెజారిటీ కస్టమర్లు టైర్ 1 నగరాలకు చెందినవారే. కంపెనీ ప్రధానంగా కస్టమర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వాటిని పరిష్కరిస్తూ ఉత్పత్తులను తీసుకురావటం కారణంగా యువత నుంచి మంచి డిమాండ్ చూస్తోంది. భారతీయ మార్కెట్లో విక్రయించే యూరోపియన్ ఛార్జర్‌లు ఎలక్ట్రిక్ కరెంట్, వోల్టేజ్ హెచ్చుతగ్గుల మార్పును తట్టుకోలేక పాడైపోవటాన్ని తాము గమనించినట్లు మిధులా పేర్కొన్నారు. అందువల్ల ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా BIS-సర్టిఫైడ్ ఛార్జర్‌లు వోల్టేజ్ హెచ్చు తగ్గులను తట్టుకుని పరికరాలను రక్షించేలా తయారు చేయబడ్డాయి. అయితే తమ ప్రయాణాన్ని తొలుత రూ.3 కోట్లతో ప్రారంభించిన కంపెనీ కేవలం మూడేళ్ల కాలంలో రూ.30 కోట్ల టర్నోవర్ స్థాయికి చేరుకుంది.

## చిన్న ఐపీవో పెద్ద లిస్టింగ్ గెయిన్..
# మార్కెట్లకు ఎదురీది అప్పర్ సర్క్యూట్..




నేడు మార్కెట్లోకి అడుగుపెట్టిన రెండు ఐపీవోలు ఇన్వెస్టర్లకు లాభాల బహుమతిని అందించాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఒకపక్క భారీ నష్టాలతో కొట్టుమిట్టాడుతుంటే మరో పక్క ఐపీవోలు మాత్రం తమవంతు పని తాము చేసుకుపోతున్నాయి. చిన్న ఐపీవోలు సైతం బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెడుతున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది టెక్‌ఎరా ఇంజినీరింగ్ కంపెనీ ఐపీవో గురించే. ఎస్ఎమ్ఈ కేటగిరీలో వచ్చిన కంపెనీ నేడు ఎన్ఎస్ఈలో మెగా లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు వాస్తవ ఇష్యూ ధర కంటే 53 శాతం అధికంగా రూ.125 రేటుకు మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చాయి. కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు లిస్టింగ్ తర్వాత ఏర్పడిన డిమాండ్ కారణంగా 5 శాతం అప్పర్ సర్క్యూట్ తాకింది. కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.35.90 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి కంపెనీ ఐపీవో ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను రూ.75-82గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సబ్‌స్క్రైబర్ల కోసం సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 27 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేకుండా పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ కేటగిరీ 128.88 రెట్లు, రిటైల్ విభాగంలో 66.52 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కేటగిరీ 31.22 సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపీవో నుంచి సమీకరించిన మొత్తాన్ని సామర్థ్యాల పెంపుకు కొత్త యంత్రాల కొనుగోలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి, రోజువారీ కార్యకలాపాల కోసం వినియోగించాలని నిర్ణయించింది.

# మారిన సుకన్య సమృద్ధి ఖాతా రూల్స్




దేశంలో ఆడపిల్లలు కలిగిన చాలా మంది ప్రస్తుతం ఎక్కువగా ఇన్వెస్ట్ చేసిన పథకాల్లో ఒకటి సుకన్య సమృద్ధి యోజన. ఇది ప్రస్తుతం దేశంలోని ప్రజల్లో ఎక్కువ మందికి ఇష్టమైన పథకాల్లో ఒకటిగా కొనసాగుతోంది. మోదీ సర్కార్ స్కీమ్ ప్రవేశపెట్టినప్పటి నుంచి మంచి రాబడితో పాటు భద్రతను కల్పించటం సక్సెస్ వెనుక కారణంగా ఉంది. అయితే అక్టోబర్ 1 నుంచి సుకన్య సమృద్ధి ఖాతాకు సంబంధించిన రూల్స్ మార్పును కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. దీంతో పథకంలో వచ్చిన పెద్ద మార్పులను ఖాతాదారులు తప్పక తెలుసుకోవాలి. లేకపోతే సదరు ఖాతాలు మూసివేతకు గురయ్యే ప్రమాదం ఉంది. కుమార్తెల భవిష్యత్తుకు సంబంధించిన విషయం కాబట్టి ఆలస్యం చేయకుండా మారిన రూల్స్ ప్రకారం నిబంధనలు పాటించటం అత్యవసరం. కొత్త రూల్స్ ప్రకారం ఇకపై తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు మాత్రమే కుమార్తె పేరుపై ఉన్న సుకన్య సమృద్ధి ఖాతాను నిర్వహించగలరు. ఈ రూల్ పాటించని ఖాతాలను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మోదీ సర్కార్ 2015లో తొలిసారిగా ఈ పథకాన్ని దేశంలో అమలులోకి తీసుకొచ్చింది. స్కీమ్ కింద కుమార్తె కోసం తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు ఖాతా ఓపెన్ చేసి పెట్టుబడులను కొనసాగించటం ద్వారా మంచి రాబడిని పొందటంతో పాటు వారి పెళ్లి సమయానికి మంచి ఆర్థిక సాయం అందుతుంది. ఖాతాను అత్యంత తక్కువ సొమ్ము రూ.250తో తెరవవచ్చు. ఏడాదికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు ఇందులో సొమ్మును డిపాజిట్ చేయవచ్చు. ప్రభుత్వం పొదుపు పథకాల్లో అత్యధికంగా 8.2 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. అలాగే కొత్త రూల్స్ ప్రకారం ఖాతాను చట్టబద్ధమైన సంరక్షకుడు కాని వ్యక్తి తెరిచినట్లయితే.. ప్రస్తుతం మారిన నిబంధనల ప్రకారం దానిని ఆమె సహజ తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకుడికి బదిలీ చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు చాలా గ్రామీణ ప్రాంతాల్లో తాత, అమ్మమ్మ, నాన్నమ్మ, మావయ్య వంటి బంధువులు ఈ ఖాతాలను తెరచినట్లు ప్రభుత్వం గుర్తించింది. అందుకే వాటిని వాస్తవ తల్లిదండ్రుల పేరుమీదకు మార్చాలని నేటి నుంచి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనలతో తప్పనిసరి చేయబడింది. ఎవరైనా వ్యక్తి తమ కుమార్తె 5 ఏళ్ల వయస్సు సమయంలో ఏడాదికి రూ.1.5 లక్షల చొప్పున పెట్టుబడిని ఆమెకు 21 ఏళ్లు వచ్చేంత వరకు కొనసాగిస్తే దాదాపు రూ.70 లక్షల వరకు రాబడిని అందుకునే అవకాశం ఉంటుంది. కుమార్తెకు 15 ఏళ్లు నిండిన తర్వాత చదువుల నిమిత్తం బ్యాలెన్స్‌లో 50 శాతం విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. పెట్టుబడిపై పన్ను ప్రయోజనాలను పరిశీలిస్తే.. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 సి కింద గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు మినహాయింపును పొందవచ్చు. ఒకవ్యక్తి కేవలం ఇద్దరు కుమార్తెలకు స్కీమ్ కింద ఖాతాను తెరిచేందుకు అవకాశం కల్పించబడింది. ఒకవేళ కవల పిల్లలు పుట్టిన సమయంలో మాత్రమే ముగ్గురి పేరుపై సుకన్య సమృద్ధి స్కీమ్ కింద ఖాతాలను తెరిచేందుకు అనుమతి ఇవ్వబడింది.

## అదానీతో పోటీపడుతున్న అనిల్ అంబానీ..
# అతిపెద్ద సోలార్ ప్లాంట్..



దెబ్బతిన్న పులి శ్వాస నుంచి వచ్చే వేడి ఎలా ఉంటుందో ఇప్పుడు అనిల్ అంబానీ చూపిస్తున్నారు. పతనం తర్వాత దశాబ్దాలుగా సైలెంట్‌గా ఉన్న అంబానీ ప్రస్తుతం వ్యాపారంలో పెద్ద అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే లిస్టెడ్ కంపెనీల రుణాలను చెల్లింపును వేగవంతం చేసిన అనిల్ అంబానీ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ మిగిలిన దేశీయ బిలియనీర్లతో పోటీపడటం ప్రారంభించారు. ఈ క్రమంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ భూటాన్‌లో వ్యాపారం సంపాదించింది. అక్కడ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు ప్రకటించింది. 1,270 మెగావాట్ల సౌర జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి భూటాన్ ప్రభుత్వ వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ తో భాగస్వామ్యాన్ని సైతం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు అందించిన సమాచారంలో వెల్లడించింది. ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని కూడా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేయబడిన కంపెనీకి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ సంయుక్త ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ కంపెనీ రెన్యూవబుల్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో వ్యాపార అవకాశాలను అన్వేషిస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీలో 250 మెగావాట్ల చొప్పున రెండు దశల్లో 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్మించనుంది. దీనిని రానున్న రెండేళ్లలో పూర్తిచేయనున్నారు. అలాగే రన్-ఆఫ్-ది-రివర్ హైడ్రో ప్లాంట్ల కోసం భూటాన్ రాయితీ నమూనాలో పనిచేసే 770 మెగావాట్ల చమ్‌ఖర్చు-1 జలవిద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో సైతం కలిపి పనిచేయనున్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు భూటాన్ చేస్తున్న ప్రయత్నాలకు రిలయన్స్ గ్రూప్ సహకారం అందించనుంది. ఈ క్రమంలో ఇప్పటికే దీనికి సంబంధించిన భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. కాగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ భూటాన్‌లో స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్, మీటరింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడంపై కూడా పని చేస్తోంది. రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్, డ్రక్ హోల్డింగ్ మధ్య భాగస్వామ్యం గ్రీన్ ఎనర్జీ డెవలప్‌మెంట్ రంగాల్లో రెండు సంస్థల బలాన్ని పెంచుతుందని డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు చెందిన ఉజ్వల్ దీప్ దహల్ అన్నారు. తాజా పరిణామాల కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు తమ బుల్ జోరును నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నాయి. రిలయన్స్ పవర్ స్టాక్ నేడు 5 శాతం పెరిగి ఎన్ఎస్ఈలో రూ.53.64 వద్ద నేడు ట్రేడవుతున్నాయి. ఇదే క్రమంలో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో 10.12 గంటల సమయంలో 1.73 శాతం లాభపడి రూ.337.75 వద్ద ఒక్కో షేరు మార్కెట్లో కొనసాగుతోంది. డిసెంబర్ 2018 తర్వాత ఇప్పటి వరకు రిలయన్స్ ఇన్ ఫ్రా స్టాక్ దాదాపు 60 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

# రెండో రోజూ పైపైకి గోల్డ్ రేటు..



ప్రపంచవ్యాప్తంగా మిడిల్ ఈస్ట్ యుద్ధ భయాలు పెద్ద ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో నేడు గోల్డ్ రేట్లు మళ్లీ పెరుగుదలను చూశాయి. ప్రస్తుతం ధర గరిష్ఠాల వద్ద ఉండగా రానున్న మరికొద్ది రోజు ల్లో ఇది గ్రాముకు రూ.8వేల మార్కును చేరుకోవచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలో పండుగ షాపింగ్ చేయాలని చూస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యు ద్ధం వేడి బంగారం, వెండి ధరలను సైతం పైపైకి తీసుకెళుతోంది. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు మరో రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7110, ముంబైలో రూ.7110, దిల్లీలో రూ.7125, కలకత్తాలో రూ.7110, బెంగళూరులో రూ.7110, కేరళలో రూ.7110, వడోదరలో రూ.7115, జైపూరులో రూ.7125, మంగళూరులో రూ.7110, నాశిక్ లో రూ.7113, మైసూరులో రూ.7110, అయోధ్యలో రూ.7125, బెంగళూరులో రూ.7110, నోయిడాలో రూ.7125, గురుగ్రాములో రూ.7125 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 100 గ్రాములకు నిన్నటితో పోల్చితే నేడు రూ.1100 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో పెరిగిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7756, ముంబైలో రూ.7756, దిల్లీలో రూ.7771, కలకత్తాలో రూ.7756, బెంగళూరులో రూ.7756, కేరళలో రూ.7756, వడోదరలో రూ.7761, జైపూరులో రూ.7771, మంగళూరులో రూ.7756, నాశిక్ లో రూ.7759, మైసూరులో రూ.7756, అయోధ్యలో రూ.7771, బెంగళూరులో రూ.7756, నోయిడాలో రూ. 7771, గురుగ్రాములో రూ.7771 గా ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.7110గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7756 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.1,01,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు ఒక కారణంగా నిలిచాయి. భౌగోళిక రాజకీయ అస్థిరత సమయంలో బంగారం తరచుగా సురక్షితమైన ఆస్తిగా కనిపిస్తుంది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ పరిస్థితులు పసిడి ధరను పెంచుతారు. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, విస్తృత ఆర్థిక పరిస్థితులు వంటి ఇతర అంశాలు కూడా బంగారం ధరల కదలికలో పాత్ర పోషిస్తాయి. మీకు బంగారం పెట్టుబడులపై ఆసక్తి ఉంటే వార్తలు మరియు మార్కెట్ ట్రెండ్స్ రెండింటినీ గమనిస్తూ ఉండటం మంచిది.

# సెన్సెక్స్ 1770 పాయింట్స్ క్రాష్



నేడు దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చూశాయి. దీంతో ఇన్వెస్టర్లు లక్షల కోట్ల సంపద నష్టాన్ని చవిచూశారు. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచీలు తమ ప్రయాణాన్ని భారీ నష్టాల్లో ముగించాయి. ముగింపు సమయంలో సెన్సెక్స్ సూచీ 1769 పాయింట్లు, నిఫ్టీ సూచీ 547 పాయింట్లు, నిఫ్టీ బ్యాంక్ సూచీ 1077 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 1334 పాయింట్ల పతనాన్ని చూశాయి. ఈ క్రమంలో అన్ని రంగాలకు చెందిన సూచీలు నష్టాల్లో ముగిశాయి. దీంతో గడచిన రెండు కొన్ని వారాలుగా స్వల్ప కరెక్షన్లతో కొనసాగిన బుల్ జోరు అంతర్జాతీయ కారణాల మధ్య పెద్ద పతనాన్ని చూస్తోంది. ఈ క్రమంలో నేడు బెంచ్ మార్క్ సూచీలు ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకుని పెట్టుబడిదారులకు కన్నీరు మిగిల్చాయి. అయితే దీనికి ఉన్న కీలకమైన కారణాలను పరిశీలిస్తే.. ముందుగా మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడ్‌కు సంబంధించి పెద్ద మార్పులను ప్రకటించింది. వీటి ప్రకారం ఇంట్రా-డే పొజిషన్ పరిమితి పర్యవేక్షించబడుతుంది. డెరివేటివ్స్ కనీస ట్రేడింగ్ మొత్తం కూడా భారీగా పెంచబడింది. వీటి విషయంలో తెచ్చిన కొత్త మార్పులు నవంబర్ 20 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ క్రమంలో ఇండెక్స్ ఆప్షన్స్ బయర్స్ నుంచి ముందస్తుగానే ఆప్షన్ ప్రీమియం వసూలు చేయబడుతుంది. ఎంపిక గడువు ముగిసే రోజున షార్ట్ ఆప్షన్ కాంట్రాక్టులకు 2% అదనపు మార్జిన్ ఛార్జ్ చేయబడుతుంది. అలాగే కనీస ట్రేడ్ మొత్తాన్ని రూ.5 నుంచి రూ.15 లక్షలకు పెంచబడింది. -మార్కెట్ల మెగా పతనానికి దారితీసిన అతిపెద్ద కారణం మధ్యప్రాచ్యంలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య అలుముకున్న యుద్ధ వాతావరణం గ్లోబల్ మార్కెట్లను భయాల్లోకి నెట్టింది. ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య యుద్ధంలో ఇరాన్ ప్రవేశం భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతను మరింత వేడెక్కించటంతో మార్కెట్లు అలర్ట్ అయ్యాయి.



## రోష్ని వాలియా అధునాతన వార్డ్రోబ్ ఎస్సెన్షియల్స్

రోష్ని వాలియా, సెప్టెంబర్ 20, 2001న జన్మించింది. ఆమె టెలివిజన్ ప్రకటనలలో తన వృత్తిని ప్రారంభించిన ప్రతిభావంతులైన భారతీయ నటి. ఆమె మెయిన్ లక్ష్మీ తేరే అంగన్ కీ షోలో తొలిసారిగా నటించింది. చారిత్రాత్మక నాటకం భరత్ క వీర్ పుత్ర – మహారాణా ప్రతాప్‌లో అజబ్దే పున్వర్ పాత్రలో రోష్ని మరియు తర్వాత తార ఫ్రమ్ సతారాలో తారా మనే పాత్రలో ఆమె పాత్రకు ప్రజాదరణ పొందింది. ఆమె ఇటీవలి ప్రదర్శనలు ఆమె ప్రతిభను మరియు బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తూనే ఉన్నాయి. తద్వారా పరిశ్రమలో ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. తారా ఫ్రమ్ సతారా, సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్‌లో ఆగస్టు 19, 2019న ప్రీమియర్ చేయబడింది. ఇది ఒక భారతీయ కుటుంబ నాటకం, ఇది తారా తన కలలు మరియు సవాళ్లను నావిగేట్ చేస్తున్నప్పుడు ఆమె ప్రయాణాన్ని హైలైట్ చేస్తుంది. ప్రదర్శన దాని ఆకర్షణీయమైన కథాంశం మరియు బలమైన ప్రదర్శనల కోసం ప్రశంసించబడింది. ముఖ్యంగా రోష్ని, ఆమె ఆకర్షణ మరియు లోతుతో ప్రేక్షకులను ఆకర్షించింది. తన నటనకు మించి, రోష్ని తన ప్రత్యేకమైన శైలికి కూడా ప్రసిద్ధి చెందింది. ఇటీవల, ఆమె ఫ్యాషన్ ప్రియుల దృష్టిని ఆకర్షించే అద్భుతమైన దుస్తులలో కనిపించింది. దుస్తులలో అందమైన పూల డిజైన్లు ఉన్నాయి, చక్కదనం మరియు ఆధునికత యొక్క సమ్మేళనాన్ని ప్రదర్శిస్తుంది. ఇది చాలా మందికి స్ఫూర్తినిచ్చే ఫ్యాషన్ ఎంపికకు సరైన ఉదాహరణ. రోష్ని సామర్థ్యం ప్రతి ఫ్యాషన్‌వాది సాధించాలని కోరుకుంటుంది.

సినీ వాయిస్ CINEMA

## ఆది పినిశెట్టి 'శబ్దం'.. రిస్కీ డిసిషన్ !



టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి ఇప్పుడు శబ్దం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. దర్శకుడు అరివళగన్ తెరకెక్కిస్తున్న ఆ సినిమాలో లక్ష్మీమీనన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే ఇప్పటికే అరివళగన్, ఆది పినిశెట్టి కాంబోలో వైశాలి మూవీ వచ్చి అందరినీ ఆకట్టుకుంది. దీంతో ఇప్పుడు శబ్దం మూవీపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఆది పినిశెట్టి పారానార్మల్ ఇన్వెస్టిగేటర్ పాత్రలో నటిస్తున్న ఆ సినిమా.. ఫిబ్రవరి 28వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది. రీసెంట్‌గా శబ్దం మేకర్స్.. ట్రైలర్ ను రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై ఆడియన్స్‌లో పాజిటివ్ బజ్ నెలకొంది. సైకలాజికల్ ఇన్‌స్టిగేటివ్ థ్రిల్లర్‌గా మూవీ ఉండనున్నట్లు.. ఇప్పటికే క్లియర్‌గా అర్థమైంది. గబ్బిలాల శబ్దంతో బాధపడుతున్న ఓ మహిళ చుట్టూ సినిమా సాగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. గబ్బిలాలు, దెయ్యం లాంటి సన్నివేశాలు... ఆడియన్స్ లో సినిమా పై మరింత ఆసక్తిని రేపుతున్నాయని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. గతంలో నిర్మాతలు తమ సినిమాలను అధికారిక విడుదలకు ముందే పంపిణీదారుల కోసం ప్రదర్శించేవారన్న విషయం తెలిసిందే. దాని ఆధారంగా థియేట్రికల్ బిజినెస్ నిర్వహించేవారు.

## బాలకృష్ణ 'డాకు మహారాజ్' ఏ నెంబర్.1



నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొంది గత నెల సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన డాకు మహారాజ్ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద డాకు మహారాజ్ సినిమా రూ.150 కోట్లకు మించి వసూళ్లు రాబట్టింది. బాలకృష్ణ వరుసగా నాల్గవ విజయాన్ని ఈ సినిమాతో దక్కించుకుని డబుల్ హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. ఈ సినిమాకు తమన్ ఇచ్చిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పలు యాక్షన్ సన్నివేశాల స్థాయిని తమన్ పెంచాడు. బాలకృష్ణతో వరుసగా నాల్గవ విజయాన్ని తమన్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ఓటీటీలో డాకు మహారాజ్ సందడి కొనసాగుతోంది. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్‌కు డాకు మహారాజ్ సిద్ధం అయ్యాడు. ఇటీవలే ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్‌లో సినిమా స్ట్రీమింగ్ కావడం మొదలైంది. తెలుగుతో పాటు హిందీ, ఇతర సౌత్ భాషల్లోనూ సినిమాను స్ట్రీమింగ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని నందమూరి అభిమానులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులు డాకు మహారాజ్ సినిమాను స్ట్రీమింగ్ చేస్తున్నారు. తక్కువ సమయంలోనే అత్యధిక వ్యూస్‌ను రాబట్టిన సినిమాగా నెట్‌ఫ్లిక్స్‌లో డాకు మహారాజ్ సినిమా నిలిచింది.

క్రీడా వాయిస్

### మరో రసవత్తర పోరుకు

## రంగం సిద్ధం



ఛాంపియన్స్ ట్రోఫీలో మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమైంది. గ్రూప్ బీలో భాగంగా అగ్రశ్రేణి జట్లు ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ లో భాగంగా ముందుగా టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లాండ్ బ్యాటింగ్ కు దిగనుంది. ఇంగ్లాండ్ చివరిసారిగా పాకిస్థాన్ లో వన్డే మ్యాచ్ ను 2005లో ఆడింది. ఈ మెగా టోర్నీకి ప్యాట్ కమ్మిన్స్ గాయం కారణంగా దూరమవ్వ డంతో ఆస్ట్రేలియా కెప్టెన్‌గా స్టీవ్ స్మిత్ ఉన్నాడు. ఇంగ్లాండ్ ముగ్గు రు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. గాయం తో ఇబ్బంది పడ్డ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ జేమీ స్మిత్ మళ్లీ తిరిగి జట్టులోకి చేరాడు. ఇకపోతే ఆస్ట్రేలి యా గత రెండు ఎడిషన్లలోనూ ఒక్క ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ కూడా గెలవలేదు. మూడు మ్యా చుల్లో ఓడిపోగా.. మూడు మ్యాచు లు ఫలితం రాకుండానే ముగి శాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో చివరిసారిగా ఆస్ట్రేలియా.. 2009 అక్టోబర్ లో మ్యాచ్ గెలిచింది. దీంతో ఇప్పుడు స్టీవ్ స్మిత్ సారథ్యంలో దిగిన ఆస్ట్రేలియాకు ఈ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం పెద్ద సవాల్‌గా మారింది మ్యాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కేరీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వారిషూస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్ఫిలిప్ సాల్ట్, బెన్ డకెట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్ స్టోన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, అదిల్ రషీద్, మార్క్ వుడ్

## పాకిస్థాన్ కోసం కోహ్లీ ప్రత్యేక వ్యూహం



ఛాంపియన్ ట్రోఫిలో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు రెండు జట్లు ఒక్కో మ్యాచ్ ఆడాయి. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ లో పాకిస్థాన్ 60 పరుగుల తేడాతో ఓటమిని చవిచూడగా.. భారత జట్టు బంగ్లాదేశ్‌ను 6 వికెట్ల తేడాతో ఓడిం చింది. భారత్-పాక్ జట్ల మధ్య మ్యాచ్ కోసం అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మ్యాచ్ కు ముందు పాకిస్థాన్ ఆటగాళ్లు ప్రకటనలు చేయడంలో బిజీగా ఉండగా.. పేలవమైన ఫామ్ తో ఇబ్బంది పడుతున్న విరాట్ కోహ్లీ ఈ కీలక మ్యాచ్ కోసం సన్నద్ధమవుతున్నాడు. మ్యాచ్ కు ముందు విరాట్ కోహ్లీ నెట్ ప్రాక్టీస్ లో బాగా చెమటలు పడుతూ కనిపించాడు. శనివారం జరిగిన ప్రాక్టీస్ సెషన్ లో ఇరు జట్లు పాల్గొన్నాయి. ఆశ్చర్యకరంగా భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. వరుణ్ చక్రవర్తితో కలిసి షెడ్యూల్ చేసిన ప్రాక్టీస్ సమయానికి మూడు గంటల ముందుగానే ఐసీసీ క్రికెట్ అకాడమీకి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ స్పిన్ బౌలింగ్ లో రాణించేందుకు ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎందుకంటే స్పిన్ బౌలింగ్‌లో కోహ్లీ బలహీనత గురించి అందరికీ తెలిసిందే. పేలవమైన ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న విరాట్ కోహ్లీ బంగ్లాదేశ్ పై 38 బంతుల్లో 22 పరుగులు మాత్రమే చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్‌తో మ్యాచ్ కోసం విరాట్ కోహ్లీ మూడు గంటల ముందుగానే ఐసీసీ క్రికెట్ అకాడమీకి ప్రాక్టీస్ చేయడానికి వచ్చాడు. కోహ్లీతో పాటు దాదాపు డజను మంది అగ్రశ్రేణి యూఏఈ బౌలర్లు ఉన్నారు. అభిషేక్ నాయర్ కోహ్లీ ప్రాక్టీసింగ్ సెషన్ కోసం వచ్చాడు. కోహ్లీ వన్డే సగటు 57.78 కాగా.. కోహ్లీ మరో 15 పరుగులు సాధిస్తే 14 వేల పరుగుల మార్కును దాటి రికార్డును సృష్టించవచ్చు. పాకిస్థాన్ తో జరిగే మ్యాచ్ లో గెలిచి సెమీ ఫైనల్ కు సులభంగా చేరుకోవాలని టీమిండియా చూస్తుండగా.. పాకిస్థాన్ జట్టు ఈ రేసులో తనను తాను నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తోంది.

## వావ్ వాట్ ఏ క్యాచ్ కేరీ.. పక్షిలాగా గాల్లోకి ఎగిరి క్యాచ్



ఛాంపియన్స్ ట్రోఫీలో మరో రసవత్తర పోరు జరుగుతోంది. గ్రూప్-బి బలమైన జట్లు అయిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లు లాహోర్ వేదికగా అమీ తుమీ తేల్చుకుంటున్నాయి. ఈ మ్యాచ్ లో భాగంగా ముందుగా టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు బౌలింగ్ ఎంచుకుంది. ఇంగ్లీష్ జట్టు మొదట బ్యాటింగ్‌కు దిగింది. బ్యాటింగ్‌కు మొదలు పెట్టిన ఇంగ్లండ్‌కు ఆదిలోనే గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇంగ్లండ్ 5.2 ఓవర్లలోనే రెండు కీలక వికెట్లను కోల్పోయింది. రెండో ఓవర్ లోనే ఇంగ్లీష్ పవర్ హిట్టర్, ఓపెనర్ ఫిల్ సాల్ట్(10) వెనుదిరిగాడు. మిడ్-ఆన్ లో ఆస్ట్రేలియా ఆటగాడు అలెక్స్ కేరీ పక్షిలాగా గాల్లోకి ఎగిరి క్యాచ్ అందుకుని సాల్ట్ కు షాకిచ్చాడు. ఈ క్యాచ్ గ్రేటెస్ట్ క్యాచ్ లలో ఒకటిగా నిలుస్తుందనడంలో ఆశ్చర్యం లేదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. వావ్ వాట్ ఏ క్యాచ్ కేరీ.. అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అనంతరం ఆరో ఓవర్‌లో జేమీ స్మిత్ క్యాచ్ ను కూడా అతడే పట్టడం విశేషం. ఈ రెండు వికెట్లు ఆసీస్ బౌలర్ బెన్ ద్వారిషూస్ కే పడడం గమనార్హం.

**ఆస్ట్రేలియా తుది జట్టు :**

మ్యాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కేరీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వారిషూస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్

**ఇంగ్లాండ్ తుది జట్టు :**

ఫిలిప్ సాల్ట్, బెన్ డకెట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్ స్టోన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, అదిల్ రషీద్, మార్క్ వుడ్.


విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్


VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com